



## పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త: మున్సిపల్ కేంద్రంలోని ప్రజా పాలనప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల లో భాగంగా మొదటి రోజు వేదిరే రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) భూదాన్ పోచంపల్లి లో


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 02, డిసెంబర్ 2024 | 16 పేజీలు


వానాకాలం వ్యవసాయ పనులు పూర్తికావచ్చాయి. ధాన్యం ఇళ్లకు చేరింది. మార్కెట్‌కు రైతులు తరలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించగా ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం తక్కువగా ఉండటంతో మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మారు. కొందరు మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్మక తప్పలేదు. ఎట్టకేలకు వానకాలం వ్యవసాయ పనులు పూర్తికాగా ఇక యాసంగి వ్యవ సాయ పనులపై దృష్టి సాధించారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇంత వరకు యాసంగిలో వరి సాగు తో పాటు ఇతర పంటల ప్రణాళిక అధికారులు ప్రకటించలేదు. ఒకటి రెండు రోజుల్లో ప్రకటించేందుకు ప్రయత్నిస్తున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద యాసంగి పంటల సాగుకు గాను ప్రణాళిక సిద్ధం చేసే పనులు అధికారులు ఉన్నారు.

ప్రభాతవార్త, సూర్యాపేట

- ధాన్యం కొనుగోళ్లలో అధికారుల బిజీ
- ప్రారంభమైన యాసంగి వ్యవసాయ పనులు
- విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలంటున్న రైతులు
- వారబంది విధింపునకు నిర్ణయం

2లో..





## ప్రణాళిక ఖరారుకు.. కసరత్తు

**ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల**

## శాంతినగర్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో విషాదం

- వ్యవసాయ బావిలో పడి 10వ తరగతి విద్యార్థి మృతి
- వ్యవసాయ పనుల నిమిత్తం విద్యార్థులను తీసుకెళ్లిన ట్యూషన్ టీచర్ బత్తిని వీరబాబు
- పరారీలో ట్యూషన్ మాస్టర్
- విద్యార్థి మృతికి కారణమైన వారిని శిక్షించాలని బంధువులు ఆందోళన



అనంతగిరి డిసెంబర్ 01 ప్రభాతవార్త

సమీకృత బాలుర వసతి గృహంలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాల్సిన సిబ్బంది పర్యవేక్షణ లోపంతో ఓ విద్యార్థి నిండు ప్రాణం బలైంది వివరాలు ఇలా ఉన్నాయి మండలం శాంతినగర్ గ్రామంలో సమీకృత ఎస్సీ,ఎస్టీ,బీసీ వసతి గృహం ట్యూటర్ బత్తుని వీరబాబు ఆదివారం ఇద్దరు హాస్టల్ విద్యార్థులను తన వ్యవసాయ పనుల నిమిత్తం టేకు చెట్లు నరికేందుకు

2లో...

## పరేషాన్

- చౌకదు కాణాలకు అందని రేషన్ బియ్యం
- షాపులు తెరిచినా కనిపించని బియ్యం నిల్వలు
- ఖాళీ చేతులతో వెను తిరుగుతున్న లబ్ధిదారులు

భువనగిరి, ప్రభాతవార్త : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించాల్సిన రేషన్‌బియ్యం చౌకదుకాణాలకు నెల ముగిసినా చేరలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 50 శాతం రేషన్‌షాపులకు రేషన్ బియ్యాన్ని డిశంబర్ 1 ముగిసినా అధికార యంత్రాంగం సరఫరా చేయలేక పోయింది. వాస్తవంగా ప్రతి నెల 30వ తేదీలోపు రేషన్‌షాపులకు అలాట్‌మెంట్ మేరకు రేషన్ గోదాముల నుంచి బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉంది. 1వ తారీఖు నుంచి 15వ తారీఖులోపు లబ్ధి దారుల బయోమెట్రిక్ తీసుకుని రేషన్ డీలర్‌లు లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా... జిల్లాలో 515 రేషన్‌షాపులు ఉండగా ఆది వారం సాయంత్రానికి 240 షాపులకు మాత్రమే రేషన్‌బియ్యాన్ని సరఫరా చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

జిల్లా వ్యాప్తంగా 2,16,841 రేషన్‌కార్డుల్లో నమోదైన 6,60,054 యూనిట్లకు ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేయల్సి ఉంది. ప్రతి నెల జిల్లా పరిధిలో గల రేషన్‌షాపుల ద్వారా 4216.320 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కార్డుల లబ్ధిదారులకు సరఫరా చేయల్సి ఉంది. ఇదిలా ఉండగా ... జిల్లా పరిధిలోని చౌటుప్పల్, భువనగిరి, మోత్కూరు, ఆలేరు, రామన్నపేట,



2లో..

# ప్రణాళిక ఖరారుకు కసరత్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంత నీరు అవసరము అవుతుంది అనే విషయ మైప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు. ఈ ఎన్ సి శివం కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయించనున్నట్లు తెలుస్తుంది. యాసంగి పంటకు నీటి విడుదలపై ప్రభుత్వము స్పష్టమైన ప్రకటన చేయాల్సి ఉంది. అందుకు అనుగుణంగానే రైతులు పంటల సాగు చేపట్టే అవకాశం ఉంటుంది. గతంలో డిసెంబర్ 10 నుంచి జనవరి 10 వరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేశారు. ఆ తర్వాత వారబందీ విధించారు. ఈ యాసంగికి ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. రైతులు మాత్రం ఎడమ కాలువ కింద యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభించారు. నార్లు పోసుకున్నారు. సాగర్ నీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల చేస్తేనే అధిక దిగుబడి వస్తుందని పలు సర్వేల్లో తేలినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారబంది కూడా అమలు చేశారు. ఈ విధంగా చేస్తే నీటిని పొదుపు చేయటంతో పాటు పంట దిగుబడి కూడా పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు. తొమ్మిది రోజులపాటు నీరు విడుదల చేసి ఆరు రోజులపాటు నిలుపుదలకు ప్రతిపాదించారు. ఈనెల పది నుంచి ఏప్రిల్ 15 వరకు ఎడమ కాలువ నీరు విడుదల చేసేందుకు ఉన్నతాధికారులకు సూచించినట్లు సమాచారం. అదేవిధంగా ఏప్రిల్ లో చెరువులను కూడా నింపుకుంటే వేసవిలో తాగునీటి సమస్య ఉండకుండా నివారించవచ్చని అభిప్రాయ పడుతున్నారు. వేసవిలో కూడా తాగు నీటి సమస్య లేకుండా నివారించేందుకు అధికారులు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో, ఖమ్మం జిల్లాలో సుమారు 6.50లక్షల ఎకరాలకు ఈ యాసంగిలో సాగర్ ఎడమ కాలనీరు విడుదల చేయాల్సి ఉంది. దీంతోపాటు ఆంధ్రాకు కూడా నీరు సరఫరా చేయాల్సి ఉంది. నల్లగొండ జిల్లాలో ఎడమకాలువ పరిధిలో 1,45,000 ఎకరాలకు 20 టీఎంసీల నీరు సరఫరా చేయాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాలో 2,30,000 ఎకరాలకు ఇరవై ఒక్క టిఎంసిల నీరు అవసరం ఉంది. ఖమ్మం జిల్లాలో 2,54,000 ఎకరాలకు 32 టీఎంసీల నీరు అవసరం ఉందని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రస్తుతము వానాకాలం ధాన్యం కొనుగోలు విషయంలో దృష్టి సారించారు. క్షణం తిరగలేకుండా పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో యాసంగి కార్యాచరణ ప్రణాళిక రూపొందించే విషయంలో కొంతమేరకు ఆలస్యం జరిగింది. రైతులకు ఇబ్బందులు కలగకుండా విత్తనాలు , ఎరువులు సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 486 గ్రామాల్లో ఎంత విస్తీర్ణంలో ఏ పంట సాగు చేస్తారు వివరాలతో వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలను ఇప్పటికే పంపాలి. కానీ వానాకాలం వ్యవసాయ పనుల్లో ఉండడంతో జాప్యం జరిగింది. ఈ క్రమంలోనే వానాకాలం పంటల నమోదు లో కూడా వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. ఒక పని తర్వాత మరో పని మీద పడడంతో వ్యవసాయ శాఖ అధికారులు ఇబ్బందులు పడక తప్పటం లేదు. ఇది ఇలా ఉండగా రైతులు ఎక్కువగా విత్తనాలను వెదజల్లే పద్ధతి పై దృష్టి సారించారు. సదరు పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీలను పెట్టి వరి నాట్లు వేసే దానికంటే డ్రం సీడర్ వెదజల్లే విధానానికి రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమైనప్పటికీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంలో మాత్రం అధికారులు వెనుకబడ్డారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. వానాకాలంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి రావడంతో కూడా అధిక స్థాయిలో దిగుబడి వచ్చేలా రైతులు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసి సహకరించాలని రైతులు కోరుతున్నారు. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని సాగు ప్రణాళికను ప్రకటించాలంటున్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

విద్యా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పునరుత్పాదక వనరులు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.వ్యాసరచన పోటీలలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన వారికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా విజయోత్సవాలలో భాగంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.. వార్షిక పరీక్షలలో మంచి మార్కులు పొందాలని కోరారు. మంచిగా చదువుకుంటే ఉన్నత స్థానాలకు వెళ్ళవచ్చని కలెక్టర్ హితబోధ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలన్నారు. మండలంలో క్విజ్ పోటీలు నిర్వహించాలని మండల విద్యాధికారికి కోరారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ గణితం కు సంబంధించిన ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలకు సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు మనోహర్, కరుణాకర్ ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

# సబ్జెక్టుల్లో విద్యార్థులు పట్టు సాధించాలి

**అర్థమయ్యే రీతిలో విద్యా బోధన ఉండాలి**

**మెనూ సక్రమంగా అమలు చేయాలి**

**ఖాళీ పోస్టుల్లో అతిథి ఉపాధ్యాయులను నియమించండి**

**జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేసిన డాక్టర్ వెంకటేష్**

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ డాక్టర్ వెంకటేష్ ఆదివారం సూర్యాపేట జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. జిల్లాలోని ఇమాంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలు,కేజీబీవీ సూర్యాపేట,నేరేడుచర్ల నందు గల మహాత్మ గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్, కోదాడలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, తుంగతుర్తిలో తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు . సందర్శనలో పాఠశాలల్లో కిచెన్ స్టోర్ రూమ్ ,పిల్లల భోజన వసతి శాల ,కూరగాయలను నిల్వ ఉంచే స్థలం,వాటి నాణ్యత,పిల్లలకి ఇచ్చే స్నాక్స్ ,మెనూ,హ్యాండ్ వాష్ మరియు విద్యార్థుల ఎడ్యుకేషన్, వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలకు ఫుడ్ వేస్ట్ చేయవద్దని సూచించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. .ఉదయం టిఫిన్ ,మధ్యాహ్నం భోజనం,రాత్రి డిన్నర్ రుచికరంగా



పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ సూర్యాపేట పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.సిబ్బంది వివరాలు, అదేవిధంగా బోధనలో అన్ని సబ్జెక్టులు ఎలా బోధిస్తున్నారు, అన్ని సబ్జెక్టులు అర్థమవుతున్నాయా లేదా విషయాన్ని పిల్లలను అడిగారు.దీర్ఘకాలిక సెలవులో ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో గెస్ట్ లెక్చరర్లను భర్తీ చేసే విధంగా నేరేడుచర్ల లోని జ్యోతిబాపూలే పాఠశాలలో సూచన చేశారు. వెంటనే పై అధికారులను ఫోన్లో సంప్రదించి వీరి స్థానంలో గెస్ట్ లెక్చర్లు నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ఉదయం, సాయంత్రం విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించవలసిందిగా సబ్జెక్టులో పట్టు సాధించే విధంగా ప్రతి సబ్జెక్టు టీచర్ ప్రయత్నించాలని సూచన చేశారు. డ్యూటీలో ఉన్న ఏఎన్ఎం పిల్లల ఆరోగ్య విషయాలపై రెగ్యులర్గా రికార్డు మెయిన్టైన్ చేస్తున్నారా ఏమైనా సీజనల్ వ్యాధులకు గురయ్యారా అనే విషయాన్ని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠశాలలో ఎదురయ్యే సమస్యల గురించి, కాస్మొటిక్ ఛార్జీలు పే చేస్తున్నారా అనే విషయాన్ని కూడా విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్లోని విద్యార్థినిలు ఇంటికి తరచుగా ఫోన్ చేయవద్దని విద్య మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా తెలియజేశారు. మెస్ చార్జీలు పెంచినందున మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందరు విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్స్ కు తెలియజేశారు.సూర్యాపేటలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్నటువంటి సోలార్ ప్యానల్స్ పనితీరును పరిశీలించి అవి పని చేయకుండా ఉన్నందున పై అధికారులకు ఈ విషయాన్ని విన్నవించి వెంటనే పునరుద్ధరించమని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించినప్పుడు పర్యటక కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా కమిషన్ సభ్యులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ స్కూల్ ను దత్తత తీసుకున్న విషయాన్ని సభ్యుల కు వివరించారు.విద్యార్థులకు కోరిక మేరకు వరంగల్ దగ్గర ఉన్నటువంటి రామప్ప టెంపుల్ పర్యటక ప్రాంతాన్ని సందర్శించుటకు అవకాశం కల్పించవలసిందిగా విద్యార్థులు కోరినందున వారి కోరికను మన్నించి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కేజీబీవీలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయినిలు రెగ్యులర్ టైం స్కేలు వర్తింపచేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహించిన మాదిద్రవ్య పోటీలలో విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతి డాక్టర్ వెంకటేష్ గారు అందజేయడం జరిగింది.సందర్శించిన ప్రతి పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు పురస్కారము అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కోదాడ సూర్యనారాయణ డీఈఓ. అశోక్ ,ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్,ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్, సెక్టోరియల్ అధికారులు జనార్ధన్, శ్రవణ్ కుమార్ పూలన్ మేడం సంబంధిత మండల విద్యాధికారులు సలీం షరీఫ్ చక్రు నాయక్ ,సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

# ప 'రేషన్'

**(మొదటి పేజీ తరువాయి..)**

గోదామ్ కేంద్రాల నుంచి వాటి పరిధిలోని 515 రేషన్‌షాపులకు రేషన్ బియ్యాన్ని ప్రతి నెల సరఫరా చేస్తున్నారు. కాగా డిశంబర్ 01 గడిచిపోతున్నా చౌటుప్పల్ గోదామ్ పరిధిలో కేవలం 950 మెట్రిక్ టన్నులు భువనగిరి గోదాం పరిధిలో 1100 మెట్రిక్ టన్నులు, మోత్కూరు గోదాం పరిధిలో 650 మెట్రిక్ టన్నులు, ఆలేరు గోదాం పరిధిలో 800ల మెట్రిక్ టన్నులు, రామన్నపేట గోదాం పరిధిలోని రేషన్‌షాపులకు 600ల మెట్రిక్‌టన్నుల చొప్పున రేషన్‌షాపులకు అధికారులు రేషన్‌బియ్యాన్ని సరఫరా చేశారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో ప్రతి నెల 1వ తారీఖు నుంచి రేషన్‌కార్డు లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేయాల్సి ఉండగా ... రేషన్‌బియ్యం సరఫరా లేకపోవడంతో కొంతమంది రేషన్ డీలర్‌లు షాపులు తెరిచి ఉన్నప్పటికి బియ్యం నిల్వలు లేకపోవడంతో కొన్ని రేషన్‌షాపుల్లోని లబ్ధిదారులు వచ్చి తిరిగి పోతున్నారే తప్ప రేషన్‌బియ్యాన్ని పొందలేకపోయారు. మోత్కూరు గోదాం పరిధిలోని అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, మోత్కూరు మండలాల పరిధిలో 86 రేషన్‌షాపులు ఉండగా ఆదివారం సాయంత్రానికి కేవలం 42 షాపులకు మాత్రమే అధికారులు రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేశారు. ప్రభుత్వం ఒకవైపు ప్రతిష్టాత్మకంగా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్‌షాపులకు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నా ఇటీవల సకాలంలో వినియోగదారులకు రేషన్‌బియ్యం అందించడంలో తీవ్ర జాప్యం నెలకొంటుండంతో లబ్ధిదారులు ఉసూరుమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాలలోని కటిక పేదరికంలో మగ్గుతున్న ప్రజానీకానికి సకాలంలో రేషన్‌బియ్యం పంపిణీ చేసి కడుపులు నింపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్టోబర్ 10, 2016న యాదాద్రి భువనగిరి జిల్లా ఆవిర్భవించినప్పటికి జనవరి 01, 2015 నుంచి కార్డులోని ప్రతి సభ్యుడికి 6 కిలోల చొప్పున ఎలాంటి గరిష్ట పరిమితి లేకుండా ఈ పాస్ విధానం ద్వారా రేషన్‌బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. అదే అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు కార్డుకు ఒక దానికి 35 కిలోల రేషన్‌బియ్యం ఇష్టంగా పంపిణీ చేయడంతో పాటు కిలో పంచదార రూ.13.50 ప్రతి నెల లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంది.

# శాంతినగర్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో విషాదం

**(మొదటి పేజీ తరువాయి..)**



తీసుకెళ్లాడు.చెట్లు కొట్టాక అక్కడే ఉన్న బావిలో ఈత కొట్టేందుకు ట్యూటర్ తో పాటు పదో తరగతి చదువుతున్న చింతలపాలెం మండలం నక్కగూడేనికి చెందిన విద్యార్థి గూగులోత్ తిరుమలేష్ (15) బావిలోకి దూకాడు. ఈత రాదని మృతుడు తిరుమలేషే చెప్పినప్పటికీ నేనున్నాను నీకేం భయం లేదని బావిలోకి దూకమని చెప్పడంతో విద్యార్థి బావిలోకి దూకాడు కాగా ట్యూటర్ బావి నుంచి బయటకు వచ్చినప్పటికీ విద్యార్థి బయటకు రాకపోవడం గమనించిన ట్యూటర్ బత్తిని వీరబాబు తోపాటు మరో విద్యార్థి సమాచారాన్ని గ్రామస్థులకు చేరవేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ అధికారులు గంటల పాటు బావిలో వెదుకులాడగా విద్యార్థి మృతదేహం లభ్యమైంది. ఇదిలా ఉండగా సంఘటన ప్రదేశం నుంచి ట్యూటర్ వీరబాబు పారిపోవడం పట్ల మృతుడి విద్యార్థి కుటుంబ సభ్యులతోపాటు పలువురు అనుమాన వ్యక్తం చేస్తున్నారు.తమ బాబుని ఉద్దేశపూర్వకంగానే భావి వద్దకు తీసుకువచ్చి ఉంటాడని వారు ఆరోపిస్తున్నారు.బాబుకి ఈతరాదని తెలిసిన బావిలోకి దూకమని చెప్పడమేమిటి అని వారు ప్రశ్నిస్తున్నారు.వార్డెన్ నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన విద్యార్థి కుటుంబ సభ్యులు డెడ్ బాడీని పోస్టుమార్టం తీసుకువెళ్లేందుకు నిరాకరించారు చావుకు కారణమైన వార్డెన్ తోపాటు,ట్యూటర్ బత్తిని వీరబాబు ఘటన స్థలానికి వచ్చి తమకు సమాధానం చెప్పాలన్నారు.కాగా పోలీసులు జోక్యం చేసుకొని కుటుంబ సభ్యులకి నచ్చజెప్పి విద్యార్థి డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి జిల్లా అధికారి డీఎస్ ఏ లత కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి,ఎస్సై నవీన్ కుమార్,డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్,ఫైర్ అధికారులు చేరుకున్నారు.

## కోర్టు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి ఎమ్మెల్సీ

ఎం సి కోటిరెడ్డి



**నిడమనూరు డిసెంబర్ ప్రభాతవార్త** నిడమనూర్ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించబోయే కోర్టు భవన నిర్మాణ పనులను సకాలంలో నిర్మించా లని శాసనమండలి సభ్యులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి గారితో కలిసి కోర్టు భవన నిర్మాణ పనులను పర్యవేక్షించి అధికారులను త్వరగా పూర్తి చేయాలని ఎం సి కోటిరెడ్డి ఆదేశించారు మండలానికి వచ్చిన న్యాయమూర్తికి అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ జూనియర్ సివిల్ జడ్జ్ సుమ బాల, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, బొల్లం శ్రీనివాస్, పుల్లారెడ్డి, వలసాని నాగరాజు, మాయ కోటి,వినోద్, శ్రీనివాస్ మెగా రెడ్డి గోదాల వెంకటరెడ్డి మట్టయ్య, జయమ్మ, స్వర్ణలత కోటేశ్వర్ రెడ్డి బిఎస్ఎన్ రాజు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల కొండ వేణుగోపాల్ రావు జయంతి వేడుకలు

పేదలకు వస్త్రాలు పంపిణీ

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుటుంబ సభ్యులు



**ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ ।** తిరుమల కొండ వేణుగోపా ల్ రావు జయంతి సందర్భంగా పేదలకు,వస్త్రాలు పంపిణీ కార్యక్రమం, నిర్వహించారు, ఆదివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో వేణుగోపాలరావు జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈసందర్భంగా మహిళలకు చీరలు,పురుషులకు ప్యాంట్ చొక్కాలు సుమారు నాలుగు వందల మందికి పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు,ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పదవ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు,మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ,9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, వారి కుమారులు తిరుమల కొండ నవీన్ కుమార్ దుర్గారావు వారి అల్లుళ్లు రాంబాబు భీమరాజు, వస్త్రాలు పంపిణీ కార్యక్రమం ప్రారం భించారు, ఈ సందర్భంగా కౌన్సిలర్ మోహన్ రావు మాట్లాడుతూ వేణు గోపాలరావు జయంతి సందర్భంగా పట్టణ ప్రజలకు మా కుటుంబ సభ్యులతో కలిసి నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేయడం సంతో షకరమని అన్నారు, ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు,శ్రీను,ఈర్ల రాంబాబు, శేఖర్, ఆంజనేయులు, చరణ్,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ కళాజాత ప్రదర్శన

**నిడమనూరు డిసెంబర్। ప్రభాత వార్త** నిడమనూరు మండలంలోని తుమ్మడం, ముకుందాపురం మరియు నిడమనూరు మండల కేంద్రంలో తెలంగాణ సంస్కృతిక సారధి నల్లగొండ జిల్లా కళా బృందం ప్రజాపాలన విజయోత్సవ సంబరాల యాత్రను విజయ



వంతంగా ముందుకు తీసుకు పోతుందని రేవంత్ రెడ్డి ఒక సంవత్సర ప్రజా పాలనలో సాధించిన అభివృద్ధి పొందిన విజయాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రభుత్వ పరమైన నిర్ణయాలు అంశాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ప్రజలకు కళా ప్రదర్శనను అర్థమయ్యే రీతిలో మండల ఎంపీడీవో సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు అభినందించారు. ఏ అంశమైనా ప్రజల్లోకి బలంగా వెళ్లాలంటే పాట ముఖ్యమని, ఆయుధమని అధికారులు కొనియాడారు. కళాకారులు రేపూరి వీర ప్రతాప్ బందెల మల్లిక కత్తుల శంకర్ నాగిళ్ల కొండల్ హోదాల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

*చింతపల్లి,1డిసెంబర్,ప్రభాతవార్త:*



అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని ఆదివారం పోలీసులు వాహనా తనిఖీల్లో స్వాదీనం చేసు కున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామ శివారులో వాహనాలు తనిఖీలు చేస్తుండగా,మారుతి ఈకో వాహనంలో బియ్యం బస్తాలు కనిపించడంతో వాహనాన్ని తనిఖీ చేశారు.వాహనంలో సుమారు 10క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం ఎక్కువయిపల్లి గ్రామానికి చెందిన జెనిగల మహేష్ నసర్లపల్లి నుండి హైద్రాబాద్ వైపు రేషన్ బియ్యంతో వస్తుండటంతో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

*మఠంపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త:*



విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలం లోని చెన్నాయపాలెం గ్రామంలో చోటుచేసుకుంది దీనికి సంబంధించి బంధు వులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బానోతు శంకర్ వయస్సు 42 సంవత్సరాలు వ్యవసాయ పనులలో భాగంగా ఉదయం తన పొలం వద్దకు వెళ్లి విద్యుత్ నియంత్రికను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు తెలిపారు మృతునికి భార్య నలుగురు పిల్లలు ఉన్నారు పేద కుటుంబానికి చెందిన శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వ ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## ఎయిడ్స్ నియంత్రణలో అవార్డు సాగర్ ఏరియా ఆసుపత్రి

జిల్లాస్థాయి అవార్డు అందుకున్న కౌన్సిలర్ మాలోత్ మంచు నాయక్




**ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ ।** నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి ఎయిడ్స్, హెచ్ఐవీ నియంత్రణ, వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలను అందించడంలో ఉత్తమ సేవలను అందించినందుకు ఉమ్మడి జిల్లాకు ఉత్తమ అవార్డు లభించింది. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన కార్య క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ హరికృష్ణ మరియు డిఈఓ సుధాకర్ చేతులమీదుగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిగిడి కౌన్సిలర్ మాలోత్ మంచు నాయక్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు రావడంతోపాటు తానే అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందని మాలోత్ మంచు నాయక్ తెలిపారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఉత్తమ సేవలందించడానికి కృషిచేస్తామన్నారు.ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మాలోత్ మంచు నాయక్ పిలుపునిచ్చారు. వ్యాధి నివారణకు కృషి చేయాలన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష ప్రదర్శించకూడదని, వారిని మనలో ఒకరిగా చూడాలని చెప్పారు. చికిత్స కంటే నివారణే ఎయిడ్స్‌కు ఏకైక మార్గమని.. ఈ వ్యాధిని తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఐవీ బాధితుల ఆరోగ్యం కాపాడటం, కొత్తవారు వ్యాధి బారిన పడకుండా చూడటం మన లక్ష్యమన్నారు. బాధితుల జీవిత కాలాన్ని పెంచేందుకు అవగాహన పెంపొందించాలని చెప్పారు. వారు పౌష్టికాహారం, అవసరమైన మందులను తీసుకునేలా చూడాలని తెలిపారు. ఎయిడ్స్‌పై అవగాహన పరచడంలో స్వచ్ఛంద సంస్థలు కూడా మెరుగైన పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

*దేవరకొండ, ప్రభాతవార్త , నవంబర్ డిసెంబర్ 01:*



అతిగా తాగిన మైకంలో ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన దేవరకొండ పట్టణం బిఎన్ ఆర్ కాలనీలో చోటు చేసుకుంది. సిఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం. డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన దామిడ్ర ఆంజనేయులు (30) అనే వ్యక్తి ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొద్ది రోజులుగా తాగుడుకు బానిసై అతిగా తాగిన మైకంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తన భార్య స్పందన చెరుకుపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఆంజనేయులు ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుడు ఎలక్ట్రీషన్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ ఒక ప్రకటనలో తెలిపారు

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ మృతి

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



విధి వక్రీకరించి తాను డ్రైవర్‌గా పనిచేస్తున్న ట్రాక్టర్ కిందనే ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాల గూడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొంగు మదన్(23)డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన పాతకోటి శ్రీను కౌలుకు చేస్తున్న వ్యవసాయ భూమిలో వరి కోత మిషన్ పనిచేస్తుండగా ధాన్యాన్నినింపేందుకు ట్రాక్టర్‌పై డ్రైవర్‌గా కూలికి వెళ్లాడు. ట్రాక్టర్ మిషన్‌కు దగ్గరగా పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు అదుపు తప్పి కిందపడిపోవడంతో రన్నింగ్‌లో ఉన్నట్రాక్టర్ ట్రాలీ అతని తలమీదుగా వెళ్లడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య రజిత, ఇద్దరు కుమారులున్నారు.ఆదివారం మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

*నాగారం డిసెంబర్ 1 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు వేముల సైదులుకు చెందిన గేదె, మధ్యాహ్నం సమయంలో మేతమేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం దగ్గరికి వచ్చింది.అక్కడ ఉన్న విద్యుత్ వైర్లు గేదె కు తగలడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు 60000 ఉంటుందని అంచనా పాడి గేదెను కోల్పోవడంతో రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతుని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తప్పిన పెను ప్రమాదం

**చౌటుప్పల్, డిసెంబర్, । ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామ శివారులో ఆదివారం తెల్లవారు పెను ప్రమాదం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ నుంచి హైద్రాబాద్‌కు బీడు మెటల్ లోడుతో వెళ్తున్న లారీ ఖైతాపురం గ్రామ శివారులోకి రాగానే ప్రమాదవశాత్తు రోడ్డుకు ఎడమ వైపున ఉన్న కల్వర్టుకు ఢీకుంది. ఈ ప్రమాదంలో లారీ పూర్తిగా దెబ్బతింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# ఇరుకుతో కొత్త రోడ్డు నిర్మాణ పనులు

**ప్రజలకు ట్రాఫిక్ తప్పని సమస్య**
**4 మండలాలు 20 గ్రామాలు ప్రజలు నిత్యం ఈ రోడ్డు పై రాక పోకలు**

**మునగాల డిసెంబరు । ప్రభాతవార్త**
ఇరుకుతో కొత్త రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి న ట్రాఫిక్ తప్పని సమస్యగా మారిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల మండల కేంద్రంలోని స్థానిక అండర్పాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి గణపవరం వరకు నిర్వహిస్తున్న రోడ్డు నిర్మాణ పనుల విషయంలో ఇప్పటికే గణపవరం ఊరు నుండి మునగాల ఊరు బయట సాగర లిఫ్ట్ కాలువ వరకు 60 అడుగుల విస్తీర్ణంతో నూతనం గా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి.మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ అండర్పాస్ బ్రిడ్జి నుంచి సాగర్ లిఫ్ట్ కాలువ వరకు నూతనంగా నిర్మిస్తున్న డబల్ రోడ్డు సిసి రహదారి నిర్మాణ పనులు ఆర్ అండ్ బి అధికారులు మరియు రోడ్డు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు చెట్లు నివాస నిర్మాణాలను తొలగించకుండా పనులు చేపట్టడం తో రోడ్డుకు ఇరువైపులా నూతనంగా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకుండా, పాత రోడ్డు పరిధిలోని నూతన రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . 4 మండలాలు 20 గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రతినిత్యం ప్రయాణిస్తుంటారు, మండల కేంద్రంలో 1000 మంది పాఠశాల విద్యార్థులు, వందలాది మంది ప్రజలు, పలువురు అధికారులు ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తూఉండగా, గత పది సంవత్స రాలుగా ఈ రహదారి నిర్మాణం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి సాధించుకున్న రహదారి నిర్మాణ పనుల విషయంలో కొంతమంది స్థానిక అధికార పార్టీ నాయకులు కాంట్రాక్టర్ కుమ్మక్కై రోడ్డు వెడల్పు చేపట్టకుండా రోడ్డుని సరిచేసి డబల్ రోడ్డు గా మార్చి చేతులు దులుపుకునే చర్యను గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు, మండల కేంద్రంలో ఇప్పటికే జాతీయ రహదారి ఫ్లై ఓవర్ నిర్మాణంతో వాణిజ్యపరంగా వ్యాపార పరంగా మునగాల ముఖ చిత్రమే మారిపోగా, మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా ఉన్న గణపవరం రోడ్డు వెంట మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల , ఎస్సీ బాయ్స్ హాస్టల్ , ఆదర్శ పాఠశాల వసతిగృహం ఎంపీడీవో, మహిళా సమైక్య, పశువైద్యశాలకు ప్రతినిత్యం వెళ్లే విద్యార్థులు ప్రజలు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా, ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనుల వెడల్పు విషయంలో అధికారుల అలసత్వంతో సమస్య మరింత తీవ్రమయ్యే పరిస్థితి దాపురించింది. కావున తక్షణమే రోడ్డు వెడల్పు నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి డబల్ రోడ్డు సిసి రోడ్డు నిర్మాణంతో శాశ్వతంగా గణపవరం రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరుతున్నారు, లేనియెడల త్వరలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని పలువురు తెలుపుతున్నారు.





# యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభం వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత

*నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త.*
మండలంలో యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. రైతులు భూములను కరిగట్టు చేసి సిద్ధంగా ఉంచారు. నార్లు పోశారు. డిసెంబరు 15 నాటికి నాట్లు వేసే కార్యక్రమానికి సమాయత్తమవుతున్నారు. పక్షం రోజులుగా నారుమల్లు పోస్తున్నారు. విత్తనాలను సిద్ధం చేసుకుని వ్యవసాయ పనుల్లో నిమగ్నయ్యారు. రైతు భరోసా ఇవ్వక పోయినప్పటికీ రైతులు స్వంతంగా పెట్టుబడి పెట్టుకొని వ్యవసాయం చేస్తున్నారు. మండలంలోని నడిగూడెం, రామాపురం, తెల్లబల్లి, సిరిపురం, వల్లపురం, కాగిత రామచంద్రపురం, బృందావనపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. రైతులు వెదజల్లే పద్ధతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని విత్తనాలను వెదజల్లుతున్నారు. శ్రీ వరి సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పద్ధతిలో తక్కువ పెట్టుబడి అవుతుందని రైతులు భావిస్తూ వరి సాగు చేస్తున్నారు. గత ఐదారు సంవత్సరాలుగా మండలంలో ని పలు గ్రామాలలో శ్రీ వరి సాగుపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారు. ఈసారి వానాకాలంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి అయింది.



యాసంగిలో కూడా అదునులో నాట్లు వేసి అధిక దిగుబడి సాధనకు రైతులు కృషి చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని ఆయకట్టు లేని గ్రామాలైన నడిగూడెం,బృందావనపురం, వేణుగోపాలపురం, కరివిరాల, చెన్నకేశవపురం తదితర గ్రామాల్లో వ్యవసాయ బావులు, బోర్ల కింద యాసంగి వరి సాగు ప్రారంభించారు. సాగర్ ఎడమ కాలువ నీరు వచ్చే అవకాశం ఈ గ్రామాలకు లేకపోవడంతో బోర్లు బావులపై ఆధారపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు గ్రామాల్లో తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారు. రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందజేయాలని కోరుతున్నారు.

# ప్రమాదకరంగా మూల మలుపులు హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు డిమాండ్

*నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త.*
మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రహదారులపై ఉన్న మూల మలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇరుకు రహదారులకు తోడు మూల తిరుగుడులు ఉండడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. నడిగూడెం నుండి రత్నవరం, తెల్లబెల్లి, రామాపురం, సిరిపురం, వల్లపురం, రామచంద్రపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, శ్రీరంగాపురం, చాకిరాల తదితర గ్రామాలకు వెళ్లే రహదారులపై ఎక్కువగా మూల తిరుగుడులు ఉన్నాయి. వీటికి తోడు రహదారులకు ఇరువైపులా కంపచెట్లు గుబురుగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితి నెలకొంది. అధికారులు కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. కొత్తవారు ఈ రహదారులపై ప్రయాణించాలంటే ఇబ్బందిగా మారింది. ఎక్కడ మూలమలుపు ఉందో వారికి అర్థం కాక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. రహదారులను విస్తరిస్తే తప్ప రాకపోకలకు అంతరాయము తొలగదు. నిత్యము ఈ రహదారిలో ఉండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారులపై మూలమలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుంది. మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులు అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతము వ్యవసాయ పనులు కొనసాగుతున్నాయి. వాహనాల రద్దీ మరింత పెరిగింది. రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించడంతోపాటు మూల తెలుగుల వద్ద రహదారులను విస్తరించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.




## కోదాడ వార్త



# నేడు మండలంలో మంత్రి ఉత్తం పర్యటన

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త.**
నేడు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి నలమా ద ఉత్తంకుమార్ రెడ్డి మండలంలో పర్యటించ నున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బరాకత్ గూడెం నుండి కాగిత రామచంద్రపురం వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేయనున్నారు. శాంతినగర్ నుండి నడిగూడెం గ్రామం వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి, అదేవిధంగా రత్నవరం నుండి ఆకుపాముల వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. పార్టీ శ్రేణులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రహదారులు నిర్మాణము పూర్తయితే ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి.

# మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన విద్యా కమిషన్ బృందం



**కోదాడ డిసెంబర్ I ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల విద్యాసంస్థల్లోని స్థితిగతులను అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సందర్శిస్తుందని విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఆర్డిఓ సూర్యనారాయణ తో కలిసి పరిశీలించారు. పాఠశాలలో భౌతిక వసతులు తరగతి గదులు విద్యా బోధన విద్యార్థుల్లో ఉన్న ప్రమాణాలు పాఠశాల హాస్టల్ భవనం కిచెన్ రూమ్ డైనింగ్ హాలు భోజనం నాణ్యత మెనూ వివరాలు తదితర అంశాలను తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు గురుకుల విద్యాసంస్థల్లో స్థితిగతులను అధ్యయనం చేసేందుకు విద్యా కమిషన్ను నిర్దేశించిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థితిగతులను పరిశీలించి వాటిని మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను హాస్టల్ వసతి భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా వేతనాలు పెంచాలని పాఠశాలలోనే కార్మికులు విద్యా కమిషన్కు వినతి పత్రం అందజేశారు రోజు ఒకే రకమైన పండును ఇస్తున్నారని విద్యార్థులు కమిషన్ సభ్యులకు తెలపగా రోజుకో రకమైన పండును ఇవ్వాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ సూర్యాపేట విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి జనార్దన్ శ్రావణ్ కుమార్ ప్రిన్సిపాల్ మాధురి శర్మ ఉపాధ్యాయులు ఉన్నారు

# నేడు విద్యుత్ అంతరాయం

**మునగాల డిసెంబరు I ప్రభాతవార్త** నేడు మునగాల మండల కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏ ఈ వికాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడినట్లు చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై ఐదు రోజుల వర్క్ షాప్

*కోదాడ డిసెంబర్ 01 ప్రభాతవార్త:*



కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజులపాటు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరియు ఎంబె డేడ్ సిస్టం అనే అంశంపై ఈసీఈ విద్యార్థు నులకు వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఆదివారం వర్క్ షాప్ ప్రారంభమైన అనంతరం మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ను విశిష్ట ఇనావేటర్స్ ప్రతినిధి సందీప్ విద్యార్థులకు ఐదు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు 10 రకాల కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం జరుగు తుందని,, విద్యార్థులు క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడం, నూతన ఆవిష్కరణను ఎలా అభివృద్ధి చేయాలో ఈ వర్క్ షాప్ ద్వారా పూర్తిగా నేర్చు కోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వర్క్ షాపులను కళాశాల నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, విభాగాధిపతి నరేష్ రెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆకాశ దీపోత్సవం ముగిసిన కార్తీక మాస వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త.*

కార్తీక మాస వేడుకలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసం ముగింపు సందర్భంగా నిర్వహించిన ఆకాశ దీపోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. ప్రమిదల్లో ఒత్తులు పెట్టి నూనె వేసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజలు చేపట్టారు. భక్తులు కనుల విందుగా తిలకించి భగవంతుడు కృపకు పాత్రులు అయ్యారు. సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో కూడా కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఆకాశ దీపోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు దీపాలను వెలిగించుకొని భగవంతుడు కృపకు పాత్రులు అయ్యారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## సింహగర్జన సభకు తరలి వెళ్ళిన మాలమహానాడు నాయకులు

*మునగాల డిసెంబరు 1 ప్రభాతవార్త*




మాలల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ నగరంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన బహిరంగ సభకు మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామ మాల మహానాడు సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు కులుకులపల్లి పుల్లయ్య, ప్రభాకర్, భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో మాలలకు జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మాలలు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని ,సమాజంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాలలకు సమాన అవకాశాలు గుర్తింపు కోసం, సంఘ ఐక్యతకు నేడు నిర్వహిస్తున్నరు అన్నారు. సింహగర్జన సభ ఒక దిక్సూచిగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మధు, దావీద్, బక్కయ్య, గోపయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి వసతులు కల్పించాలి

**కోదాడ డిసెంబర్ । ప్రభాతవార్త:** పాఠశాలలలో ప్రభుత్వ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సరియైన వసతులు కల్పించాలని ఎస్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఆ సంఘ జిల్లా వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం జరగడం లేదన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే ప్రకటించి అమలు చేయాలని, క్యాష్ లెస్ హెల్త్ కార్డు లను అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు అందవలసిన బకాయిలన్నీ వెంటనే చెల్లించాలని, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించాలని, 317 జీవో బాధితుల్న దరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు బంధం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తొలగించాలని, ఈ బాధ్యతలు నిర్వహించడం వల్ల అనవసరమైన ఒత్తిడి, పిల్లల చదువుకు ఆటంకం కలుగుతుందని, మధ్యాహ్నం భోజనం నిర్వహణలో ఏ లోపం ఉన్న ఉపాధ్యాయులను బాధ్యులుగా చేసి సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకుండా, వండటానికి గ్యాస్ సరఫరా చేయకుండా, పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు చెల్లించకుండా, పాఠశాలలో వండడానికి సరైన సౌకర్యాలు కల్పించకుండా ఉపాధ్యాయులను అధికారులను బాధ్యులు చేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్థిక కార్యదర్శి రూపుల నాయక్, జిల్లా ఉపాధ్యక్షు లు బూర వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు, గురువారెడ్డి, జిల్లా కార్యదర్శులు చేపూరి నరసింహారావు, గుండు ఆదినారాయణ, బెజవాడ శ్రీనివాస్, వివిధ మండలాల బాధ్యులు ఎం నరసింహారావు, గొర్రె నాగరాజు, వి చంద్రశేఖర్ ,ఎస్.కె కాసిం ,సిహెచ్ శ్రీనివాస్, సురగాని లింగయ్య, నాగిరెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## పెందోట శ్రీనివాస్ వెసిన పిటిషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు

*రామన్నపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ అడ్వకేట్ పెందోట శ్రీనివాస్ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా వృత్తి పరంగా కాకుండా కంసాలి, కంచరి,కుమ్మరి,ఇల్పి లను ఒకే కులంగా విశ్వ బ్రాహ్మణులుగా పరిగణలోనికి తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారి చేయడం పట్ల విశ్వబ్రాహ్మణ సంఘం,స్వర్ణకార సంఘం జిల్లా ఉపాద్యక్షులు ఆద్వర్యంలో నాయకులు ఆదివారం హర్షం ప్రకటించారు .ఈ సందర్భంగా జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సామాజిక,ఆర్దిక, విద్య ,ఉద్యోగ , రాజకీయ కులగణణ సర్వేలో విశ్వబ్రాహ్మణుల కులం కాకుండా వృత్తి పరంగా వేర్వేరు కులాలను చేర్చి సర్వే చేయడంపై రాష్ట్ర హైకోర్టు స్పష్టతనిచ్చిందని ఆయన గుర్తు చేశారు దీంతో వేర్వేరు కులాలుగా పేర్కొనడం పట్ల విశ్వబ్రాహ్మణుల సంఖ్య తగ్గి రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలలో తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొంటూ విశ్వబ్రాహ్మణ సంఘాలు రాష్ట్రంలోని 33జిల్లాల కలేక్టర్లు బిసి కమీషన్‌కు, బిసి సంకేమ శాఖ మంత్రికి పలుమార్లు విన్నవించినట్లు తెలిపారు.అనంతరం అడ్వకేట్ పెందోట శ్రీనివాస్ ఇతర లీగల్‌సెల్ వారికి ఆయన కృతజతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాసోజు శ్రీనివాసాచారి, ఆకవరం శ్రీనివాసాచారి,చొల్లేటి చంద్రశేఖరాచారి,కానోజు పాండురంగాచారి,కన్నెగంటి ప్రబాకరాచారి,మారోజు రాఘవాచారి,పిన్నోజు వెంకటేశ్వర్లు చారి,పిన్నోజు ఉపేందర్‌చారి,కొల్లోజు నరేష్,శుభకోటి శ్రీకాంతాచారి తదితరులు పాల్గొన్నారు.

# జనంతో కిక్కిరిసన చెర్వుగట్టు

ఇసుకపోసినా రాలనంత జనం

స్వామి అమ్మవార్లకు లక్షపుష్పార్చన



**నార్కట్‌పల్లి, డిసెంబర్ । ప్రభాతవార్త** కార్తీక మాసం చివరి రోజు ఆదివారం అమావాస్య కలిసి రావడంతో తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి రాష్ట్రం నలుమూలలనుండి భక్తజనులు పోటెత్తారు. చెర్వుగట్టు ప్రాంతమంతా జనసంద్రాన్ని తలపించింది. అడుగడుగునా భక్తుల శివనామసమ్మరణలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగిపోయింది.కార్తీక దీపారాధన, స్వామి వారి దర్శనం, అర్చన అబిషేకములతో చెర్వుగట్టు ఆధ్యాత్మిక శోభను సంత రించుకుంది. అమావాస్య సందర్భంగా తెల్లవారుఝామునుండే ఆలయంలో ప్రత్యేక పూజార్చనలు, అభిషేకములు నిర్వహించారు. సామూహిక అభిషేకములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సాయంకాలం ప్రతి నెల అమావాస్యకు నిర్వహించే లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులుశని ఆదివారాలు సెలవులు, ఆదివారం అమావాస్య కలిరావడంతో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి తరలి వస్తారనేది అందరికీ తెలిసినదే కానీ అంచనాలకు మించి భక్తులు రావడంతో ఎన్ని ఏర్పాట్లు చేసినా అవి తక్కువే అయ్యాయి అయినా భక్తుల రద్దీకి తగినట్లుగా పారిశుద్ధ్యం వంటి విషయాలలో ఆలయ అధికారులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.అయితే భక్తుల రద్దీ అధికంగా



ఉన్నా రాష్ట్ర నలుమూలలనుండి భక్తులు వస్తున్నా రావాణా సౌకర్యాలు కల్పించడంలో ఆర్‌టిసి పూర్తిగా విఫలమయ్యింది, దీంతో యల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్ కావడమే కాకుండా రొడ్లపైన ప్రయాణీకులతో నిండిపోయింది.ఆర్చి నుండి గట్టు వరకు జనంతో కిక్కిరిసిన ప్రాంతంలో ఒక వైపు చలి, వర్షం, కావలసిన చోటుకు వెళ్ళడానికి సరైన బస్సులు లేక ప్రయాణీకులు ఎంతో ఇబ్బంది పడ్డారు.దీంతో వారు ప్రైవేటు ఆశ్రయించారు.చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెం, నార్కట్‌పల్లి లలో తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన భక్తుల గంటల కొద్దీ వేచి ఉన్నారు. సామార్థ్యానికి మించిన భక్తులతో ప్రైవేటు వాహనాలు అధిక మొత్తం డబ్బులు వసూలు చేస్తూ ఇష్టంవచ్చినట్లుగా చార్జీల భారాన్ని ప్రయాణీకులపై మోపారు.దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి నెల ఆర్‌టిసి వారు చెర్వుగట్టుకు ప్రత్యేక బస్సులు నడపాలని ప్రయాణీకులు కోరారు.పూజాది కార్యక్రమాలలో ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సతీష్ శర్మ మరియు అర్చక బృందం, కార్యనిర్వహణాధికారి నవీన్ రెడ్డి, సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, రాజేశ్వరి, నరేష్, రాంబాబు, సతీష్, ధోని తదితర సిబ్బంది, అశేష భక్తులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

నేడు మిర్యాలగూడలో నిర్వహించనున్న సిపిఐ(ఎం) జిల్లా వమాసభల నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న భ ఆరీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న పిలుపునిచ్చారు. ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 2,3,4 తేదీలలో మిర్యాలగూడలో జరుగుతున్న సభలకు ప్రతి ఒక్కరూ హాజరయి విజయవంతం చేయాలని కోరారు.పార్టీ ప్రముఖులు, ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలను వివరించేందుకు సభలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

...గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోడి శ్రీనివాసులు అరుణ

**చండూరు,1డిసెంబర్,ప్రభాతవార్త:** రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యిరూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణి చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు దంపతులు ఈ సంవత్సరం జనవరి నెల 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమం ఆదివారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 12వ నెల నిత్యావసర సరుకులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని తెలిపారు.ఏ ఆసరా లేని



నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయ మన్నారు. తమ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని,ప్రాణం ఉన్న ఉన్నంతవరకు నిరు పేదలకు సేవ చేస్తూనే ఉంటా మని అన్నారు.తమ గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లి దండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి ,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జాతీయ సర్పంచ్ అవార్డు అందుకున్న ముద్దం సత్తమ్మ మారయ్యగౌడ్

<u>*చింతపల్లి,1డిసెంబర్,ప్రభాతవార్త:*</u>

చింతపల్లి మండలం తక్కెళ్లపల్లి గ్రామ మాజి తాజా సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్యగౌడ్ హైద్రాబాద్‌లో జాతీయ బహుజన సాహిత్య అకాడమి అంతర్జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతులమీదుగా బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డును అందుకున్నారు.గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుండి వారి కుమారుడు ముద్దం రవీందర్‌గౌడ్ సహకారం తీసుకొని గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలు,సర్పంచ్‌గా నాటినుండి 5 సంవత్సరాల తన పదవీకాలంలో గౌరవ వేతనాన్ని గ్రామ మౌలిక సదు పాయాల కోసం స్వచ్ఛందంగా వినియోగించడం, పాఠశాలకు, దేవా లయాల నిర్మాణాలకు తమ స్తోమత మేరకు సహాయ సహకారాలు అందిచడంతోపాటు అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణం చేపట్టి గ్రామంలో సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీలు,ఎల్ఈడి లైట్లు,పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక, బృహత్ పల్లె ప్రకృతివనం,నర్సరీ,న్యూట్రీషన్ పార్కు,ప్రభుత్వం చేపట్టిన ప్రతి పని చేసినందుకు, గ్రామస్తులు తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రతి పనిని



ఎంతో చిత్తశుద్ధితో చేస్తూ గ్రామస్తుల సహకారం తీసుకొని దేవాలయాల ముందు సిసి నిర్మాణాలు, దైవ కార్యక్రమాలు ,ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను బహుజన సాహిత్య అకాడమీవారు తమ సేవలను గుర్తించి ఈ జాతీయ పురస్కారాన్ని అదించడం జరిగిందని తెలిపారు.ఈ కార్య క్రమంలో అవార్డు సెలక్షన్ కమిటీ నెంబర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, గ్రామ పెద్దలు పోతగోని రామస్వామిగౌడ్, కాంగ్రెస్ యువజన నాయకులు శిరసావాడ జగన్,అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం


<u>*ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ 1*</u>



ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన మాలల సింహ గర్జనకు నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీ పైలాన్ కాలనీ నుంచి ప్రజలు నాయకులు ఆదివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నంది కొండ మాల మహానాడు వర్కింగ్ ప్రసిడెంట్,రాష్ట్ర నాయకులు గుంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమిలేయర్, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సభకు వెళ్లేందుకు తమను అన్నివిధాలుగా ఆర్థికంగా ప్రోత్సాహించిన సీనియర్ కాంట్రాక్టర్ పయర్ల లక్ష్మయ్య కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఆశాస్త్రీయం, న్యాయసూత్రాలకు విరుద్ధం అని దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్ భత్తులప్రకాష్, కార్యదర్సులు రవింద్ర భూపతి, యాళ్ల విజయ్,జక్కుల శాంసన్, వెంకట సుబ్బయ్య వసమధు, శ్రీనివాస్, జంగా శ్రీనివాస్, పచ్చి మాల బాల కుమార్ పాల్గొన్నారు.

## మహానేత ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు

<u>*నిడమనూర్ డిసెంబర్1 ప్రభాతవార్త*</u>



నిడమనూరు మండలంలోని వేంపాడు స్టేజి దగ్గర దివంగత నేత నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య4 వర్ధంతి సంద ర్భంగా వారి విగ్రహానికి మాజీ శాసనసభ్యులు వారి కుమారుడు నోముల భగత్ వారి కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజేందర్ రెడ్డి.మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ, వివిధ మండలాలకు చెందినబి. ఆర్. స్. నాయకులు, కార్యకర్తలు ఉద్యమ కారులు మహిళా మణులు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జంగిలి రాములు, సాదం సంపత్, శంకర్, రామాంజయ, వివిధ మండలాల బి. ఆర్. స్ మాజి సర్పంచ్ లు మాజీఎంపీటీసీతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ

**రామన్నపేట, డిసెంబర్ I ప్రభాతవార్త** ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆద్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వ హించారు ఈ పోటీలను తహశీల్దార్ లాల్‌బహదూర్,ఎంపిడివో యాకుబ్ నాయక్, ఎంఇవో శ్రీనివాస్‌రెడ్డిలు ఈ పరీక్షలను పరిశీలించి విద్యార్థు లకు తగిన సూచనలు సలహాలను అందించారు.అనంతరం నిర్వహించిన బహు మతి కార్యక్రమంలో వ్యాసరచన పోటీల్లో ప్రదమస్థానం గెలుచుకున్న ఎన్ ఐశ్వర్య 9వ తరగతి,జనంపల్లి గురుకుల పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థినిలు వి.అలేఖ్య ద్వితీయ స్థానం సాదించగా 10వ తరగతి విద్యార్థిని ఇ.సాత్విక, బాలికల ఉన్నత పాఠశాల రామన్నపేటకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైపట్లు అదికారులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సోమవారం జిల్లా కేంద్రంలోని వెన్నెల కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.వీరి వెంట ఆర్‌పి పాల్వంచ హరికిషన్,శ్రీనివాసాచారి, సి ఆర్‌పి సుమన్ పాల్గొన్నారు.






## ఉద్యోగ పదవి విరమణ సన్మానం

<u>*మర్రిగూడ,1డిసెంబర్,ప్రభాతవార్త:*</u>



మండలంలోని లెంకలపల్లి ఎపిజివిబి శాఖలో అటెండర్‌గా పని చేస్తున్న కూరెళ్ల వెంకటేశం గత 38 సంవత్సరాలుగా సుదీర్ఘంగా తోటి ఉద్యోగులకు, ఖాతాదారులకు సేవలందిస్తూ ఉద్యోగ పదవి విరమణ పొందారు.ఆయన పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ రీజినల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ వెంకటేష్ హాజరై వెంకటేశం దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జగదీష్‌రెడ్డి,క్యాషియర్ సాయికుమార్,దామెర ఉత్తరయ్య,కోరె సత్తయ్య, లింగారెడ్డి, ఖాతాదారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి


<u>*చింతపల్లి,1డిసెంబర్,ప్రభాతవార్త:*</u>




మిర్యాలగూడలో శుక్రవారం నిర్వహించన్ను సిపిఎం 21వ జిల్లా మహా సభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరధిలోని వింజయమూరు స్టేజివద్ద మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ భూమికోసం భుక్తి,విముక్తికోసం పోరాటం చేసిన తెలంగాణ సాయుధ రైతన్న పోరాటం చరిత్ర గల నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 2,3,4 తేదీల్లో నిర్వహించే మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ మహాసభ సందర్భంగా 2న జరుగు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బివి రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ చెరుపల్లి సీతారాము,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జూలకంటి రంగారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ బహిరంగ సభను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు,మండల కమిటీ సభ్యులు పోలె యాదయ్య, ఏర్పుల మైబు,ఆరకంటి వెంకటయ్య, పాల్గొన్నారు.

## బక్కినిని కలిసిన యాదయ్య

**నార్కట్‌పల్లి, డిసెంబర్ I ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహు లును మండల నాయకులు లింగాల యాదయ్య హైద్రాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలుసు కుని పుష్పగుచ్ఛాలు అందజేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, చంద్రబాబునాయుడు త్వరలో తెలంగాణ తెలుగు తమ్ముళ్ళ ను కలుసుకుని నూతన ఉత్సాహాన్ని నింపుతారని అన్నట్లు తెలిపారు.



# మాదిగ జాతి మరో పోరాటానికి సిద్ధం కావాలి

*చిట్యాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

ఎస్సీ రిజర్వేషన్ అమలుకోసమై రాష్ట్ర ప్రభుత్వంపై మరో పోరాటకు సిద్ధం కావాలని ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సూచనల మేరకు సంఘం మండల కమిటీ సమావేశము లక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వ హించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా భారత సుప్రీం కోర్టు సానుకూల తీర్పు ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చట్టాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన మాదిగ జాతికి తీవ్ర నష్టం జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మేడి కృష్ణ మాదిగ, అధికార ప్రతినిధిగా మేడి అర్జున్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గా కావలి కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షునిగా మేడి వీరస్వామి మాదిగ, కార్యదర్శిగా వడ్డేపల్లి భిక్షం మాదిగ, ప్రచార



కార్యదర్శిగా అంబాల నవీన్ మాదిగ, ఏం ఎస్పీ మండల కమిటీ అధ్యక్షునిగా సోమల పురుషోత్తం, అధికార ప్రతినిధిగా ఎరసాని సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా బుస్సు శంకర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ , జిల్లా సహాయ కార్యదర్శి పెరిక లింగస్వామిమాదిగ, జోగుసురేష్ మాదిగ, చుక్క నరసింహ మాదిగ, యాకారి మత్స్యగిరి మాదిగ, మేడి శంకర్ మాదిగ, మేడి నరసింహ మాదిగ బుస్సు శంకర్ మాదిగ తదితరులు ఉన్నారు.

## మన ముదిరాజ్ మహాసభ అధ్వర్యంలో ఘనంగా పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 1*

నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్లో మన ముదిరాజ్ మహాసభ నకిరేకల్ మండల అధ్యక్షుడు అంబటి చిరంజీవి అధ్యక్షన తెలంగాణా మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ శ్రీ. లచ్చి రెడ్డి వచ్చేసి పూల మాలలు వేశారు మరియు మత్స్య పరిశ్రమక సహకార సంఘం నల్గొండ జిల్లా ఛైర్మన్ కనుకు వెంకటనారాయణ. మూసి మాజీ ఛైర్మన్ సాదుల నర్సయ్య మన. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్య క్షులు నక్క రాంభానేష్ ముదిరజ్లు పాల్గొని మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య ప్రాణ త్యాగంతో తెలంగాణా ఉద్యమం ఉవెత్తున ఎగిసి పడిందని సాధించు కున్న తెలంగాణలో ఫలాలు బడుగు బలహీనర్గాలకు అందేలా తెలంగాణా



సమాజం అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బండమీది నర్సింహ, గందాసిరి రామకృష్ణ, వనం చందర్ రావు,దాసరి బిక్షపతి, నిదుర రమేష్,చేవ్వ ప్రవీణ్, చెవ్వ వెంకన్న, అంబటి నర్సయ్య, దాసరి సత్యనారాయణ, నిద్ర సైదులు, నిద్ర మల్లేష్,బందరి ముత్తయ్య, చెవ్వా నాగరాజు,చేవ్వా సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఐక్యతకు ప్రతిరూపం కార్తీక వనభోజనాలు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :*

ఆయా కులాలు, సంఘాలలో సమైక్యత చాటడానికి అందరూ కలిసి జరుపుకునే కార్తీక మాస వనభోజనాలు చక్కగా తోడ్పడుతాయని వక్తలు పేర్కొన్నారు. కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కార్తీక మాసం వన భోజనం కార్యక్రమాన్ని నిర్వాహకులు బొడిగె బాలరాజు, చెరుకు రామలింగం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసంలో ప్రతి ఏటా ఈ వన విహారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువకులు హాజరై సహపంక్తి వనభోజనాలు చేసి, రోజంతా ఆహ్లాదకరంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, షేక్ మోసిన్, చెరుకు ప్రవీణ్, దోర్నాల రామచంద్రం, కామాటి లింగయ్య, బొడిగె లక్ష్మయ్య, బొడిగె రవీందర్, బొడిగె యాదయ్య, చెరుకు మధు, మిద్దెల మధు, బొడిగె సాయి కుమార్, పెద్దగోని అంజన్ కుమార్, భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, బొడిగె అంజయ్య, చిట్టిపోలు రాజశేఖర్, అంతటి అశోక్, రత్నం నర్సింహ, గంగాపురం సత్యనారాయణ, బత్తుల నర్సింహ, ఆకుల శ్రీను, మారుపాకల



అంజయ్య, బొమ్మిడి సంజీవరెడ్డి, అన్నెబోయిన రమేష్, కుంభం బలరాం, మొహమ్మద్ వాజీద్, నమ్ముల వెంకటేశం, నర్సింగ్ వెంకటేశం, పైళ్ల రవి, గోపగోని లింగస్వామి, గరిషె వెంకటేష్, నమ్ముల రవి, రెడపాక సురేష్, శివశెట్టి భాస్కర్, బొడిగె కుమార్, కొయగూర వెంకటేష్, బడే రవి, బొడిగె నగేష్, సత్తార్ పాషా, నమ్ముల శ్రీకాంత్, మునగాల శంకరాచారి, మిద్దెల శ్రీను, నర్సింగ్ నరేష్, గండూరి గోవర్ధన్, చిట్టిపోలు శ్రీకాంత్, రెడపాక యాదయ్య, పానుగుల్ల చంద్రశేఖర్, బొడిగె లింగస్వామి, కొయగూర నరేష్, బొడిగె శివ, మాయిని విక్రమ్, బొడిగె నవీన్, బొడిగె విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ పెద్ద ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిలువేరు ప్రభాకర్

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 1** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన నల్లగొండ పెద్ద ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గ్రామ మాజీ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న. ఈ కార్య క్రమంలో సీనియర్ మాజీ ఎంపిటిసి గోనె నరసింహారావు,కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు సిలువేరు ప్రభాకర్,టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులువనం చంద్రరావు, నాయ కులు జిల్లా దాకయ్య,ఆలకుంట్ల యాదగిరి, దోర్నల వెంకన్న, బండమీది పరశురాములు, బండ మీది ఎల్లయ్య, రుద్రాక్షి రమేష్, రుద్రాక్షిలింగయ్య,మెండి రాములు, జిల్లా వెంకన్న,జిల్లా నాగరాజు, నేలపట్ల అంజయ్య,నల్లగొండ ముత్తయ్య, నల్లగొండ లింగయ్య, నల్లగొండ ఎల్లయ్య,ఆలకుంట్ల చంద్రయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు



## సింహ గర్జనకు తరలిన మాలలు

**నడిగూడెం, డిసెంబర్ 1, ప్రభాత వార్త.** హైదరాబాదులో ఆదివారం నిర్వహించినమాలల సింహగర్జన సభకు నడిగూడెం మండల మాలలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమములో ఆర్గనైజ్ టీమ్ గుజ్జా అంజి, కొమ్ము రమేష్, మల్లికార్జున్, థామస్, గురు స్వామి, సైదులు, దాసరి నరేష్, విజయకుమార్, ప్రభాకర్, కిరణ్, జెమ్మి వీరా స్వామి, రెడ్డిమల్ల రాంబాబు, వాసు సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## పైళ్ల కవితకు నివాళులర్పించిన దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 1*



నకిరేకల్ మండలం మంగళ పల్లి గ్రామానికి చెందిన పైళ్ల కవిత అకాల మరణం చెందడంతో వారి మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వారితో పాటు మాజీ ఎంపీటీసీ బచుపల్లి పద్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు పూల శ్రీకాంత్, సతీష మునిందర్ రావు,రాజేష్, నాగయ్య, శంకర్, రజిత, సైదులు, లింగయ్య, జానయ్య, సతీష్, సైదులు ఎండి యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు

## విద్యా దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 1*




ప్రజా పాలన ఉత్సవాలో భాగంగా మొదటి రోజు విద్య దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ ఎంఈఓ నాగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ పన్నాల రాఘవరెడ్డి వెంకటేశ్వర రావు నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య తదితరులు పాల్గొన్నారు

## కుమ్మరి వృత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా నీలకంఠం నరేష్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీపాండురంగ కుమ్మరి వృత్తిదారుల సహకార సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వ హించారు. ఈసందర్భంగా కుల పెద్దలు, సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నీలకంఠం నరేష్, ఉపాధ్యక్షుడిగా సిలివేరు గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఊట్కూరి రమేష్, కోశాధికారిగా నీలకంఠం కిష్టయ్యలతో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నీలకంఠం నరేష్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కులస్తుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొ న్నారు. తన ఎన్ని కకు సహ కరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు నీలకంఠం ముత్తయ్య, సిలివేరు లింగయ్య, నీలకంఠం యాదయ్య, ఊట్కూరి నరసింహ, సిలివేరు సత్తయ్య, నీలకంఠం లింగస్వామి, సిలువేరు బాలకృష్ణ, నీలకంఠం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సగర సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సగరులను బీసీడీ నుండి ఏ లోకి మార్చాలి**

**సగరులను ప్రభుత్వ అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో చేర్చాలి**

**సగర సంఘం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర**



**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ I** సగర కులస్తులను ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో చేర్చాలని సగర సంగం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సగర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సగరులను బీసీ డి గ్రూప్ నుండి ఏ గ్రూపులోకి మార్చాలని కోరారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని సాగర్ రోడ్ లో స్థానిక ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో సగర సంగం నలగొండ పట్టణ కమిటీ సమావేశం జరిగింది ఈ సమా వేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ సగర ఉప్పరులు ప్రపంచానికే వన్నెతెచ్చే అద్దాల మేడలను నిర్మించడంలో ఆధునిక ఇంజనీర్లుగా నిలుస్తున్నా మన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా సగరుల జీవన విధానంలో మార్పు లేదన్నారు. ప్రభుత్వపరంగా సగరులకు ఎలాంటి రాజకీయ ఆర్థిక సమానత్వ హక్కులు పొందలేక అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 70 సంవత్సరాల స్వాతంత్ర కాలంలో ఇంకా వెనుకబాటుకు సగరులు, సగరుల హక్కుల సాధన కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు, విద్యా ఉద్యోగ వివిధ సంస్థల్లో సగరులకు ప్రాతి నిధ్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నల్లగొండ పట్టణ నూతన సగర కుల సంఘం, మహిళా కమిటీ, యువజన కమిటీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాసాల నరేందర్ సగర,ప్రధాన కార్యదర్శిగా నేర్లకంటి రాములు సగర, కోశాధికారిగా రాసాల ఆంజనేయులు సగర,మహిళా అధ్యక్షురాలుగా గొల్లూరి మంగమ్మ సగర,ప్రధాన కార్యదర్శిగా గొల్లూరి కృష్ణవేణి సగర, కోశాధికారిగా రాసాల రాధిక సగర,ఉపాధ్యక్షురాలుగా బూరుగుపల్లి హేమలత సగర,సంయుక్త కార్య దర్శిగా రాసాల శైలజ సగర,యువజన సంఘం అధ్యక్షుడుగా రాసాల యాదయ్య సగర, ప్రధాన కార్యదర్శిగా రాసాల యోగేష్ సగర, కోశాధికారిగా కొలుగురి రమాకాంత్ సగర లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్య క్రమంలో సగర సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లెట్ల మారయ్య సగర,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సందుపట్ల లక్ష్మణ్ సగర,ప్రధాన కార్యదర్శి బి.కరుణాకర్ సగర,కోశాధికారి ప్రవీణ్ సగర,గంట కృష్ణయ్య సగర, ఆలేటి శివ ప్రసాద్ సగర,నేర్లకంటి దయాసాగర్ సగర,మాజీ మహిళా అధ్యక్షురాలు నేర్లకంటి వసంత సగర,ఉంగరాల సైదులు సగర,నేర్లకంటి సుధాకర్ సగర, గొల్లూరి వెంకటేశ్వర్లు సగర,శేఖర్ సగర,గొల్లూరి పుల్లయ్య సగర, యాదయ్య సగర,నర్సింహా సగర,శ్రీను సగర,కల్లేట్ల లింగయ్య సగర,నేర్లకంటి సత్తయ్య సగర, పెండెం వెంకటేష్ సగర,గంట సరిత సగర,ధనలక్ష్మి సగర,ఉంగరాల అనిత సగర,దుంపల నాగమ్మ సగర,ఉంగరాల వెంకన్న సగర, సగర సంఘం నాయకులు, మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఐక్య ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**కార్తీక వనభోజనాలు**






**కట్టంగూర్, డిసెంబర్ I, ప్రభాతవార్త** కట్టంగూర్ గౌడ ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో గౌడ ఐక్య ఉద్యోగుల ఆత్మీయ సమ్మే ళనం, కార్తీక వన భోజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సోమగాని శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులంతా ఐక్యంగా ఏర్పడి కులస్తుల అభ్యున్నతి కోసం పాటుపడడం హర్షనీయమన్నారు. కేవలం కుల కార్యక్రమాలకి పరిమితం కాకుండా గ్రామంలో ఇతర సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం స్ఫూర్తి దాయకమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఎరుకల సత్తయ్య సార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ పోగుల జగన్మోహన్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఆడిట్ అధికారి కానుగు వెంకటేశం గౌడ్, ఫారెస్ట్ కన్వర్జేటర్ ఆఫ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పూర్వ చైతన్య పాఠశాల వ్యవహర్త, విశ్రాంత టీచర్ పొడిచేటి రాములు గౌడ్, చెనగోని శ్రీనివాసులు గౌడ్, బుడిగ సైదులు గౌడ్, పోగుల రాములు గౌడ్ , పోగుల నగేష్ గౌడ్ , ఐతగోని లక్ష్మీ నారాయణ గౌడ్, మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులు ఎరుకల లక్ష్మీ నారాయణ గౌడ్ , పొడిచేటి పుల్లయ్య గౌడ్, పొలగోని జానీ గౌడ్, గుండు నాగరాజు గౌడ్, డాక్టర్ పొడిచేటి కిరణ్ గౌడ్, పోలగోని రవికుమార్ గౌడ్, పోగుల రమేష్ గౌడ్, పోగుల సత్యనారాయణగౌడ్, ఎరుకల విజయ్ కుమార్ గౌడ్, పోగుల శంకర్ గౌడ్, పొడిచేటి నగేష్ గౌడ్, బత్తిని నాగరాజుగౌడ్, పోగుల శ్రీను గౌడ్, ఐతగోని సత్యనారాయణ గౌడ్, మాదగోని బాలు గౌడ్, పెద్ది సతీష్ గౌడ్, దండంపెల్లి వెంకన్న గౌడ్, ఐతగోని సైదులు, పామనుగుండ్ల నవీన్ గౌడ్, కానుగు శ్రీ కాంత్ గౌడ్, పి.అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి వెంకట్ రెడ్డి ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**తేరా పర్వత్ రెడ్డి నేతృత్వంలో రాంపురంలో**

**180 మందికి ఉచిత వైద్య సేవలు**

**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండండి**

**సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి**

**పెద్ద అడిశర్లపల్లి ౦Iడిసెంబర్ ప్రభాతవార్త:** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మండలంలోని పలు గ్రామలలో ప్రతి ఆదివారం సూర్య హాస్పిటల్ ఎండి, నల్లగొండ లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు ప్రజల్లో నుంచి భారీ స్పందన లభించింది, ఆదివారం నాడు మండలం లోని రాంపురం గ్రామంలో తేరాపర్వత్ రెడ్డి నేతృత్వంలో రివర్ నిమ్స్, సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వ హించారు, రాంపురం,నేనావత్ తండా ,ఫకీర్ పురం ,పొగాకు వారి గూడెం గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి వైద్య సేవలు పొందారు.ఈ శిబిరంలో 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, అనంతరం తేరా పర్వత్ రెడ్డి , గ్రామస్తులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భం గా ఆయన మండలంలోని ప్రజలకు సేవలు అందించేందుకు చేపట్టిన ఉచిత వైద్య శిబిరాలకు ప్రజలల్లో విశేషమైన స్పందన రావడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు, గ్రామాలలో ప్రతి ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలతో పాటు నల్లగొండ లోని సూర్య హాస్పిటల్ నందు ఉమ్మడి పీఏపల్లి మండల ప్రజలకు ప్రతిరోజు ఉచిత వైద్య సేవలు అందించ నున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్య నారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు తేర పర్వత్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శివాజీ, లక్ష్మణ్ ,భీముడు ,శ్రీనివాస్ రెడ్డి, గోపీ,సిబ్బంది శేఖర్, నవీన్పాల్గొన్నారు.



## నల్లగొండ



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*కట్టంగూర్, డిసెంబర్ 1,(ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పోగుల యాదమ్మ అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కట్టంగూర్ ఐక్య ఉద్యోగుల వేదిక ఆధ్వర్యంలో సేకరించిన రూపాయలు 20వేల 500లను ఆదివారం ఆమె కుటుంబానికి అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గీత కార్మికుడు పోగుల వెంకటయ్యగౌడ్ ను కట్టంగూర్ గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోగుల వెంకటయ్య గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ప్రిన్సిపల్ పోగుల జగన్మోహన్ గౌడ్ , విశ్రాంత ఉపాధ్యాయులు ఎరుకల సత్తయ్య సార్, మేడ్చల్ జిల్లా ఆడిట్ అధికారి కానుగు వెంకటేశం గౌడ్, అసిస్టెంట్ కన్వర్జేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి యరకల శ్రీనివాస్ గౌడ్, యల్ఐసి అడ్వైజర్ చెనగోని శ్రీనివాసులు గౌడ్, సాందీపని పాఠశాల కరస్పాండెంట్, సీనియర్ జర్నలిస్టు పోగుల రాములు గౌడ్ , సీనియర్ జర్నలిస్టు పోగుల నగేష్ గౌడ్ , మండల గౌడ యువజన సంఘం అధ్యక్షులు ఎరుకల లక్ష్మీనారాయణ గౌడ్, గౌడ ఉద్యోగులు ఐతగోని లక్ష్మీనారాయణ గౌడ్, పోగుల శంకర్ గౌడ్, పోగుల సత్యనారాయణ గౌడ్, ఎరుకల విజయ్ కుమార్ గౌడ్, ఐతగోని సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## అమరుడు పోలీస్ కృష్ణయ్య స్ఫూర్తి కొనసాగించాలి

*డిండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త*




తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర మలిదశ ఉద్యమ అమరుడు, ముదిరాజ్ ముద్దుబిడ్డ పోలీస్ కృష్ణయ్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని డిండి ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పొలం శ్రీను, బలముల ప్రేమ్ కుమార్ లు అన్నారు. ఈమేరకు ఆదివారం వారు మాట్లాడుతూ డిండి మండల కేంద్రంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో పోలీస్ కృష్ణయ్య 15వ వర్థంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కృష్ణయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమకారుల ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నా రు. పోలీస్ కృష్ణయ్య ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిందన్నారు. కృష్ణయ్య ముదిరాజ్ బిడ్డ కావడం మనందరం గర్వించాల్సిన విషయమని ఆయన ఆశయ సాధనకు ప్రతి యొక్క ముదిరాజ్ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యక్షులు తవిటి సుదాకర్, కటికర్ల శ్రీను, సహాయ కార్యదర్శి నూకం శ్రీ ను, కోశాధికారి పోలం మల్లేష్, ఆడిటర్ సాయిబాబ, చంద్రయ్య, సైదులు, అంజి, సందీప్, నరేష్, బి.సందీప్, అరవింద్, ముదిరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ ల్లో బెల్ట్ షాపుల దందా

**మామూళ్ల వసూళ్ల కోసం ఒక కానిస్టేబుల్ ఏర్పాటు?. .**

**నిషేధిత సారా కేసులు నమోదు,**

**అక్రమ మద్యం విక్రయాలు**

**మహిమాన్విత యాదగిరిగుట్ట క్షేత్రం చుట్టూ బెల్ట్ షాపులతో మద్యం విక్రయాలు**

*భువనగిరి,డిసెంబర్ 1 ప్రభాతవార్త*

"రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా" అన్న చందంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రొబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా కేసులు, బెల్టు షాపులతో మద్యం విక్రయాలు ఎక్సైజ్ అధికారుల అండదండలతో నిర్భయంగా కొనసాగుతున్నాయి. ఏ గల్లీలో ,ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపుల్లో 24 గంటల పాటు మద్యం అమ్మకాలు అందుబాటులో ఉంటున్నాయి. దీంతో ప్రజల ఆరోగ్యం, జేబుకు చిల్లులు, అప్పులపాలు, గొడవలకు కారణం అవుతున్నాయి. అవేవీ పట్టనట్లుగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ సంఖ్యను పెంచే ఆలోచనలో ఎక్సైజ్ అధికారులు బిజీగా ఉంటూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. సారా నిషేధిత జిల్లాగా యాదాద్రి భువనగిరి జిల్లాను ప్రకటించిన ఎక్సైజ్ అధికారులు సారా, బెల్లం ను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు చెబుతూ తమ తప్పును తామే ఒప్పుకుంటున్నారు. కేవలం ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చేందుకే ఎక్సైజ్ అధికారులు పోటీపడుతూ తమ వృత్తి ధర్మాన్ని, నిబంధనలను పాతరేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఉండగా అందులో భువనగిరి, రామన్నపేట, ఆలేరు, మోత్కూరు స్టేషన్ల లో ఆలేరు పోటీపడుతూ మద్యం విక్రయాలలో ముందు స్థానంలో దూసుకుపోతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 82మద్యం దుకాణాలు 12 బార్లు ఉన్నాయి. జిల్లాను సారా రహిత జిల్లాగా రెండు జూన్ 2017వ రోజున ప్రకటించిన ఎక్సైజ్ అధికారులే ఈ సంవత్సరం జూన్ నాటికి 284 సారా విక్రయకేసులను నమోదు చేసినట్లు వారే చెబుతున్నారు. ఈ సందర్భంగా 30 మందిని అరెస్టు చేసి 1378 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 98175 లీటర్ల పానకం ధ్వంసం చేసినట్లు, బెల్టు షాపుల విషయంలో 58 కేసులు నమోదు చేసినట్లు చెబుతున్నారు. ప్రజల ఆరోగ్యాలు, శాంతి భద్రతలు, ఆర్థిక పరిస్థితులను పట్టించుకోకుండా ఎక్సైజ్ శాఖ కేవలం ధనార్జన కోసమే విధులు నిర్వహిస్తున్నారు. ఆలేరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఆలేరు, యాదగిరిగుట్ట, మోట కొండూరు తుర్కపల్లి, రాజాపేట ఐదు మండలాలు ఉండగా 178 లీటర్లమద్యం , 138 లీటర్ల బీర్లు సీసాలను బెల్ట్ షాపుల నుండి స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు చెబుతున్నారు. ఆలేరు స్టేషన్ పరిధిలోని ఐదు మండలాలలో వైన్సులు ,పర్మిట్ రూములు నిబంధనలు పాటించడం లేవని అందరికీ అర్థమవుతున్నాయి. మద్యం దుకాణాలలో ఇష్టం వచ్చినట్లుగా విక్రయాలు, పరిమిట్ రూముల నిర్వహణ పూర్తిగా ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలతో వారి అనధికార ఆజ్ఞలతోనే కొనసాగుతున్నాయి. దీంతో మద్యం దుకాణాల యజమానులు నిబంధనలను పాతరెసి ఇష్టమొచ్చినట్లుగా దందా చేస్తున్నారు. అంతే కాకుండా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో మద్యం దుకాణాలు, పర్మిట్ రూములను తమకు ఇష్టం వచ్చినట్లుగా కొనసాగించడమే కాకుండా పుణ్యక్షేత్రం చుట్టూ భక్తులకు కష్టనష్టాలు కలిగే విధంగా బెల్ట్ షాపులను దర్జాగా నిర్వహిస్తున్నారు.. మద్యం దుకాణాలు పర్మిట్ రూముల అక్రమాలపై ఎవరు ఫిర్యాదు చేసినప్పటికీ డోంట్ కేర్ అన్నట్లుగా ఆలేరు ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రవర్తిస్తూ విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ పరిధిలో మద్యం విక్రయాల విషయంలో అక్రమాలకు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట పడకపోతే ప్రోత్సహిస్తున్న వారికి ప్రజల నుండి మహిళల నుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడే ప్రమాదం ఉంది.

## కాంగ్రెస్ ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సిం హ్మా**

*భువనగిరి రూరల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసిసారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండమడుగు నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాల ప్రకటించి ప్రభుత్వంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇన్డ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు వెంటనే ఇవ్వాలని, మండలంలో భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూము లను సేద్యం చేసుకుంటున్నవారికి నూతన పాసుబుక్కులు ఇవ్వాలని, ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించే బునాదిగాని కాలువ పూర్తి చేయాలని, మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి వడపర్తి కత్వ ద్వారా భువనగిరి చెరువు, అనాజిపురం, నందనం, నమత్ పల్లి చెరువులను నింపె విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాంత రైతాంగం కోసం గోదావరి జలాలు సాధించేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాడుతామని, పోరాటాలకు ప్రజలు, రైతులు కలిసి రావాలని పిలుపునిచచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం , సిపిఎం మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ , రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గునుగుంట్ల శ్రీనివాస్ , గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ1 కార్యదర్శి ఏదునూరి వెంకటేశం, మాజీ వార్డ్ మెంబర్ పిట్టల వెంకటేశం , గంగనబోయిన పాండు , వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోల్లెపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

**జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి**

*భువనగిరి డిసెంబర్ 1 ప్రభాతవార్త :*

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ల లో భాగంగా మొదటి రోజు "2 రీ రన్" ను ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రభుత్వ భువనగిరి జూనియర్ కళాశాల (బాలుర) నుండి భువనగిరి ఖిల్లా వరకు రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పచ్చ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతోందని, డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జరిగే అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు 2రీ రన్ ప్రోగ్రాం చాలా విజయవంతంగా నిర్వహించామని, ఇదే స్ఫూర్తితో జిల్లా అధికారులు వారి వారి షెడ్యూల్స్ ప్రకారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలని తెలియజేస్తూ ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని అన్నారు . విజయ పథములో ముందుకు తీసుకుపోవాలని, ఈవిజ యోత్సవాలు ప్రజల కు అర్ధం అయ్యే విధంగా ముందుకు తీసుకుపోవాలని సూచించారు. సెల్ ఫోన్ వద్దు ఆటలే ముద్దు, మహిళ లకు వరం మహాలక్ష్మి పథకం, రైతుల అండ రైతు బరోసా , అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమం లో , ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమీషనర్ రామాంజనేయ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి కే. ధనంజనేయులు, హెరిటేజ్ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి , అంజయ్య ,దిడ్డి బాలాజీ గారు. జిల్లా అధికారులు, సిబ్బంది, నవభారత్ యువజన సంఘం నాయకులు కరుణ్ , విద్యార్థులు, జాతీయ , అంతర్ జాతీయ క్రీడాకారులు, యువతి యువకులు, క్రీడా ఉపాధ్యాయులు పాల్గొన్నారు



భువనగిరి వార్త



## ఘనంగా అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని, జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద కిష్టయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుక్కదుగు సోమయ్య , సాదు విజయ్ కుమార్ లు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని ప్రాణ త్యాగం చేసి మొట్టమొదటి అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని, ఆయన మరణం స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు. ఆయన జయంతి,వర్ధంతి వేడుకలు ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి అశోక్, గద్దె నర్సింహ, ఎనబోయిన జంగీర్,ఉడుత భాస్కర్,బీసుకుంట్ల సత్యనారాయణ,కుక్కదూగ పద్మ,బోయిని బాలరాజ్,పిట్టల రాములు,బొబ్బిలి ఉమా మహేశ్వర్ ,గోరెంకల శివశంకర్,దిడికడి భగత్, పిట్టల బాలరాజు,పిట్టల కనకయ్య,ఎనబోయిన సత్యనారాయణ,కస్తూరి పాండు,పులి వెంకటేష్, బీమారి నర్సింహ,కొలుపుల నాగరాజు,మేడబోయిన వెంకటేష్,గీస కొండ ల్,తుమ్మల పాండు,ఉడుత వెంకటేష్, పెంట యతీష్,పెంటబోయిన నాగ రాజు,జిన్నా కృష్ణ, మొలకల సత్యనారాయణ, లింగాల బాలరాజు,దొప్ప వెంకటేష్, పోతరాజుల రవి,నీలం శ్రీనివాస్,కనుక బాలరాజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను వ్యతిరేకిస్తూ బిజెపి బైక్ ర్యాలీ

*భువనగిరి రూరల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆదివారం భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వ హించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా వారు ఇచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా ఊరూరా తిరిగి వాటిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా యాత్ర ప్రముక్ దాసరి మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ, మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ , నాయకులు క్యాసాని శ్రీనివాస్ యాదవ్,వడ్డెబోయిన వెంకటేశం, మట్ట ఆంజనేయులు,బుగ్గ దేవేందర్ భూక్య నరేష్ నాయక్, కొత్తపల్లి చంద్రశేఖర్,బబ్బురి సురేష్ గౌడ్,పడమటి మాణిక్యం రెడ్డి, గునుగుంట్ల నగేష్, ధరావత్ వెంకట్ నాయక్, ఎనబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

### -అంతర్ జిల్లా బేస్‌బాల్ జట్ల ఎంపిక

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*






క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్అన్నారు. ఆదివారం 4వ అంతర్ జిల్లా బేస్‌బాల్ జట్ల ఎంపిక ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నల్లగొండ జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్‌యాదవ్‌లతో కలిపి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ అధ్వర్యంలో నాల్గవ అంతర్ జిల్లా బేస్‌బాల్ క్రీడల్లో ఎంపికైన మహిళా జట్టు జగిత్యాల జిల్లాలోఈనెల 7,8,9 తేదీల్లో జరిగే నాల్గవ సీనియర్ అంతర్ జిల్లా బేస్‌బాల్ క్రీడల్లో ఈ జట్లు పాల్గొంటాయన్నారు. అదే విధంగా ఈనెల 13,14,15 తేదీల్లోమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే టోర్నమెంట్‌లో ఈ జట్లు పాల్గొంటాయన్నారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభకబరిచిజాతీయస్థాయికి ఎంపికై నల్లగొండ జిల్లాకు పేరు తేవాలన్నారు. నల్లగొండ జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి చిర్ర మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నలుమూలల నుండి 160మంది పురుష, మహిళా క్రీడాకారులుఈ ఎంపికలో పాల్గొన్నట్లు తెలిపారు. వారిలో పురుషుల నుండి 18, మహిళల నుండి 18మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వారే కాకుండాస్టాండ్‌బై పద్దతిలో ఇరు విభాగాల నుండి ఏడుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిలు కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, బాల్తి వెంకటరత్నం, మద్ది వెంకటేశ్వర్లు, కబడ్డీ సీనియర్‌క్రీడాకారుడు జంగా లక్ష్మణ్‌యాదవ్, ఉస్మాన్, సూర్యాపేట జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ జోజి, పిఇటిలు సుజాత, సునీల్, నాగమణి, మంజుల, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ప్రజాపాలన విజయోత్సవాలు

### -మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో ఈనెల 3 నుండి 9 వరకు విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ తెలిపారు. ఈనెల 3 నుండి9 వరకు 6 రోజులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, తెలంగాణ అమరవీరుల స్థూపం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జాతీయ నాయకులవిగ్రహాలను విద్యుత్ దీపాలతో అలంకరించనున్నట్లు తెలిపారు. పట్టణంలో 2కె రన్, మున్సిపల్ పనులు, మహిళాశక్తి యూనిట్ల ప్రారంభోత్స వంమున్సిలర్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, పట్టణ ప్రముఖులు, ప్రముఖ నాయకులతో ప్రజాపాలనవిజయోత్స వ ర్యాలీ, చెత్తా చెదారం తొలగించడం, ముగ్గుల పోటీలు, మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం, పబ్లిక్ టాయిలెట్స్, ప్రభుత్వ పాఠశాలలు, మత, చారిత్రాత్మక కట్టడాల, సంబంధ ప్రార్థన ప్రదేశాల వద్ద స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పారిశుద్ధ్యం, పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు,భద్రత సామాగ్రి పంపిణీ, మహిళా శక్తి కింద స్వయం సహాయ సంఘాల మహిళలకు బ్యాంక్ లింకేజ్ చెక్కుల పంపిణీ, పారిశుద్ధ్య కార్మికులకుసన్మానం, ఇందిరా మహిళా స్టాల్స్ ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతాలున్నారు.

# మున్నూరు కాపులు రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగాలి

### - రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మున్నూరు కాపులు రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగాలని మున్నూరు కాపు సంఘం రా ష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ అన్నారు. ఆదివారం మున్నూరు కాపు కార్తీకమాస వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై తెలంగాణ రాష్ట్రంలో బిసిలలో అధిక శాతం జనాభా కలిగిన మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగలేకపోవడం వల్ల ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబాటు తనానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా మున్నూరు కాపులు తమ పిల్లలను బాగా చదివించాలని, తర్వాత వివిధ వ్యాపారరంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మున్నూరు కాపు యువత ఉన్నత చదువులు చదివి రాజకీయాల్లో అడుగుపెట్టి అవినీతి, బ ంధుప్రీతి, ఆశ్రి త పక్షపాతంతో కునారిల్లిపోతున్న రాజకీయాలను ప్రక్షాళన చేయాలని కోరారు. రాష్ట్రానికి, దేశానికి మంచి పాలకులు వచ్చే విధంగా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.300 కోట్లు ఇవ్వాలని కోరారు. స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మున్నూరు కాపులఅభివృద్ధికి చేయూతనందించాలని ఆయన కోరారుఈ కార్యక్రమానికి ధూళిపాల ధనుంజయనాయుడు అధ్యక్షతన వహించగాధూళిపాల శ్రీనివాస్ ఆహ్వానితులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు చదల సత్యనారాయణ, గాలి శ్రీనివాస్, రజనీకాంత్, ఉసా రఘు, కోలపాటి వెంకటేశ్వర్లు, కెవిఎన్.మూర్తి, బాల వెంకటేశ్వర్లు, దేవిశెట్టి రామ్మూర్తి, రాయల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, నూనె సులోచన, అమరోజు నాగరాజు, బండారు శ్రీను, సందీప్, చిట్టిపోతుల రమేష్, మేకల సైదయ్య, దేవిశెట్టి పద్మ, కొట్టు మోహన్‌రావు, రామిశెట్టి మురళి, శంకర్, కొట్టు బాబు, కంబాల శ్రీనివాస్, రాంశెట్టి రాంబాబు, చల్లా కృష్ణయ్య, పాలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ పరిషత్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణ పరిషత్‌ను ఏర్పాటు చేయాలని బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారపరాజు వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం కల్వకొలను ప్రసాద్, సుధాకర్ సోదరుల మామిడి తోటలో బ్రాహ్మణ సంఘ కార్తీక వనభోజనాల కార్యక్రమం జరిగింది. . పేద బ్రాహ్మణులను ఆదుకునే విధంగా ప్రభుత్వ పథకాలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వేద విద్య చదివిన విద్యా ర్థులకు బహుమతులు అందించారు. అలాగే బ్రాహ్ మణ ప్రముఖులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా నారపరాజు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ముడుంబ దామోదరాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా ధూళిపాల రామకృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శిగా బొబ్బిళ్లపాటి శేషగిరిరావు, కోశాధికారిగా భువనగిరి శ్యాంసుందర్, బ్రాహ్మణ మహిళ అధ్యక్షురాలుగా చకిలం ఉమా ఎన్నికయ్యారు. ఆటపాటల్లో పాల్గొన్న వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకొలను ప్రసాద్,సుధాకర్, కూనపులి చలపతిరావు, జగదీష్, చ ం ద్రప్రసాద్, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, అప్పారావు మొదలగు వారు పాల్గొనగా ఊరె రామ్మోహన్‌రావు, మ ంత్రిప్రగడసుందర్ రాఘవరావులు ఎని ్నకల అధికారులుగా నిర్వహించారు.






# మాలల సింహగర్జనకు భారీగా తరలివెళ్లిన శ్రేణులు

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మాలలందరూ ఐక్యతతో ఎస్సీ వర్గీకరణ అడ్డుకునేందుకు ఆదివారం నిర్వహిస్తున్న హలో మాల ఛలో హైద్రాబాద్ మాలల సింహగర్జనకార్యక్రమానికి పట్టణంలోని మాలలు భారీగా తరలివెళ్లినట్లు మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు ముంఢ్లగిరి కాంతయ్య, మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మాద్గుల శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి, వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన దళితుల రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రంగాల్లో దళితులందరూ అనుభవించాలన్నారు.దళితుల మధ్య చిచ్చుపెట్టే వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్,జిల్లా అధ్యక్షులు సామరాజు, నాయకులు నాగటి గిరి, కోటయ్య, వెంకన్న తదితరులున్నారు.

# ఛలో హైద్రాబాద్‌కు తరలిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘం నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 1 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘం (మాల మహానాడు) ఆధ్వర్యంలో ఆదివారం మాల సోదరులు పెద్ద ఎత్తున హైద్రాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుబాటి బాబూరావు మా ట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణను ప్రాణాలు వొడ్డయినా అడ్డుకుంటామన్నారు. మాలలకు వ్యతిరేకంగా పని చేసే నాయకులకు స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు రాష్ట్ర కోకన్వీనర్ లచ్చిమల్ల నర్సింహారావు, ఇట్టిమల్ల బెంజిమాన్, ఇట్టిమల్ల శ్రీను, కోలపూడి దయాకర్, జిల్లా కోకన్వీనర్ గొట్టెముక్కల రాములు, బుల్లెద్దు అరుణ్, సప్పిడి సైదులు, పాశం కోటమ్మ, పాశం నర్సింహారావు, కుడితొట్టి ఇర్మియ, చప్పిడి సావిత్రి, కోలపూడి కళ్యాణ్, మామిడి బెంజి, తుమ్మకొమ్మ అరుణ్, గోపి,రాము,కొలపూడి ప్రవీణ్, మాదుగుల దశరథ్, సింగారం, ఇట్టిమల్ల వినోద్, కొచ్చెల ప్రసాద్, మెంద రమేష్, చింతమల్ల వెంకన్న, కందుల కళ్యాణ్, సుహాసిని తదితరులుపాల్గొన్నారు.

## నేడు మండలానికి రాష్ట్ర మంత్రివర్యులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి రాక

*మోతె.. డిసెంబర్ 1, ప్రభాతవార్త.*



.జాతీయ రహదారి 9 నుండి మోతె మండల కేంద్రం వరకు నూతనంగా ఏర్పాటు చెయ్యనున్న ఆర్ అండ్ బి రోడ్డు కు రాష్ట్రం మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి శంకుస్థా పన చెయ్యనున్నట్లు మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత ప్రదర్శన

*తుంగతుర్తి. డిసెంబర్ 1. ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై కళాకారుల చేత కళాజాత ప్రదర్శన నిర్వహించారు ఆదివారం మండల పరిధిలోని మొండికుంట తండా. కేశవాపురం. గానుగు బండ గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్. రైతులకు2 లక్షల రూపాయల రుణమాఫీ. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు. 2 00యూనిట్ల ఉచిత కరెంటు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు. స్వయం సహాయక సంఘాలకు నిధులు.మహిళా శక్తి క్యాంటీన్సు.గిరిజన శిక్షణ ఉపాధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను పలు అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళారూపాల ద్వారా జిల్లా నలుమూలల ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ



పథకాలపైకళాజాత ప్రదర్శన నిర్వహించి ప్రజలకు తెలియ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిగా సారధి కళాకారులు గడ్డం ఉదయ్.వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. డప్పు శంకర్. పాక ఉపేందర్.మేడిపల్లి వేణు.మంజుల.రాధా. శిరీష.వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరిలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

*తిరుమలగిరి 1 డిసెంబర్ ప్రభాతవార్త.*

తిరుమలగిరి ప్రాథమిక ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రజలలో చైతన్యవంతం తీసుకురావాలని కోరారు. ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని తెలియని వారి తో ఈ విషయం అర్థమయ్యేలా తెలియజేయాలని ఆమె సూచించారు. ఈ వ్యాధి శృంగారం తో వచ్చేవ్యాధి అని ఆమె వివరించారు. అందువలన ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రక్త మార్పిడి వలన, ఇంజక్షన్ తీసుకునేటప్పుడు సిరంజి మార్చకపోయినా వచ్చే వ్యాధి కాబట్టి, ప్రతి




ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేపించుకోవాల ఆమె సూచించారు. ముఖ్యంగా గర్భవతులు వారి భర్తలు తప్పనిసరిగా హెచ్ఐవి టెస్ట్ పరీక్షలు చేపించుకోవాలి. దీనివలన పుట్టపోయే బిడ్డకు హెచ్ఐ నుండి రక్షణ పొందేందుకు అవకాశం ఉంటుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని తెలుసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప ఏఎన్ఎంలు మాధవి రజిత శ్రీలత మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు... భూసారనికి ముప్పు.

*....మోతె... డిసెంబర్ 1, ప్రభాతవార్త.*

..వానాకాలం పంటల సాగు పూర్తి కావడం తో యాసంగి పంటల సాగు కోసం రైతులు తమ భూములను సిద్ధం చేస్తున్నారు. గతంలో కొడవళ్ళతో వరి పంట కోతలను మొదళ్ల వరకు కోసేవారు. అనంతరం ధాన్యాన్ని సేకరించి వరిగడ్డిని కట్టలు కట్టి పశుగ్రాసానికి వినియోగించేవారు. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో పాటు, కూలీల కొరత ఏర్పడడంతో ఆధునిక వ్యవసాయ పద్దతుల అనుసరణలో భాగంగా హార్వెస్టర్ల సహాయంతో వరి కోతలను చేపడుతున్నారు. దీంతో వరికొయ్యలు పెద్దవిగా పొలంలో మిగిలిపోతున్నాయి. దుక్కి దున్నే సమయం లో నాగళ్లకు వరికొయ్యలు అడ్డు వస్తున్నాయని భావిస్తూ పలుచోట్ల రైతులు వరికోయ్యలకు నిప్పంటిస్తున్నారు. దీంతో భూమిలో ఉండే మిత్రపురుగులు అంతరించడం తో పాటు భూసారానికి ముప్పు కలుగుతుందని వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు. పైగా వాతావరణ కాలుష్యం ఏర్పడడంతోపాటు పంట పొలాల్లో ఉండే బోర్ల కు చెందిన కేబుల్ వైర్లు, ఫ్యూజ్ డబ్బాలు కాలిపోయే ప్రమాదం ఉంది. అనుకోకుండా వరికొయ్యలకు అంటించిన నిప్పు సమీపంలో ఉన్న ఇళ్లవద్దకు చేరే ప్రమాదం కూడా ఉంటుంది. రోడ్లకు ఇరువైపులా వరికొయ్యలకు నిప్పంటించడంతో పెద్దగా పొగ ఏర్పడడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. దీని ద్వారా అనుకోకుండా ప్రమాద ాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. రైత ులు రోటవెటర్ ద్వారా నేలలోనే గడ్డిని కలియ దున్నాలని వ్యవ సాయ అధికారులు సూచి స్తున్నారు...వరి కొయ్యలకు నిప్పంటిస్తే మిత్ర పురుగులు అంతరించే ప్రమాదం....మండల వ్యవసాయ అధికారిని అరుణ..వరికొయ్యలకు నిప్పంటించి భూమిని దుక్కి దున్నడానికి రైతులు సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయి. వరి కొయ్యలకు నిప్పంటించడంతో భూమిలో ఉన్న మిత్ర పురుగులు అంతరించే ప్రమాదం ఉంది. పైగా భూమిలో ఉండే సేంద్రియ కర్బనం సైతం నశిస్తుంది. వాతావరణ కాలుష్యం సైతం ఏర్పడనుంది. రైతులు రోటవెటర్ ద్వారా వరికొయ్యలను భూమిలో కలియ దున్నితే



## వైభవంగా అయ్యప్ప పడిపూజ

*.నూతనకల్.. డిసెంబర్ 01 ప్రభాతవార్త.*

.మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని చన్నీళ్ల సోమయ్య, వెంకటేష్ స్వాముల స్వగృహంలో హరిహరసుతుడు అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమంలో భాగంగా కోలాటాలు, భజనలు,నృత్యాలు చేస్తూ, అయ్యప్ప గీతాలను ఆలపిస్తూ స్వామివారిని ఊరేగింపుగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుండి పడిపూజ కార్యక్రమం నిర్వహించే స్వామి ఇంటి దగ్గరకు తీసుకువెళ్లారు.అనంతరం మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి,అయ్యప్ప,శివ మాల ధారణ స్వాములచే ప్రత్యేక పూజలు నిర్వహి ంచడంతోపాటు, అభిషేకాలు,అంగపూజ,అష్టోత్తర శతనామావళి, పంచామృ తాభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



అస్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు లింగాల మల్లేష్ స్వామి,లింగాల రామ చంద్ర య్య,వెంకటయ్య, వెంకన్న,అనంతుల లింగమూర్తి, ఆంజనే యులు ,నారగాని యాకస్వామి,పసుల రవి యాదవ్,జలగం వెంకటేశ్వ ర్లు,నారగాని రాజేష్,శీలం మధు,గుండా భరత్,అనంతుల సోమయి ్య,వెంకన్న, దేవరకొండ మహేష్,లింగాల లోకేష్, కొండ్ర లింగారెడ్డి,అనంతుల సతీష్, తదితర స్వాములు,కుటుంబ సభ్యులు ,బంధుమిత్రులు,భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కు జర్నలిస్టులు సన్మానం

*మద్దిరాల/ డిసెంబర్ 1:ప్రభాతవార్త*

:ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డిని నియమించినందుకు మండల కేంద్రంలో జర్నలిస్టులు ఆదివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వర్ధిల్లు వెంకన్న శ్యాంబాబు గుండాల లింగయ్య యాదవ్, మధు, వెంకన్న, శ్రీనివాస్ లు ఉన్నారు



# సూర్యాపేట వార్త

## మండల వాసికి డాక్టరేట్ మోతె..

*మోతె.. డిసెంబర్ 1, ప్రభాతవార్త...*

.మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన గునగంటి స్రవంతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో 14వ స్నాతకోత్సవం సందర్భంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆమె ప్రస్తుతం మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.గునగంటి స్రవంతి డాక్టరేట్ అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు మండవ కార్తీక్ , వెంకన్న, జయలక్ష్మి, , గ్రామస్తుల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు



## రైతులను ఎండబెట్టి రాష్ట్ర ప్రభుత్వం పండుగలు చేస్తుంది

*తుంగతుర్తి. డిసెంబరు1. ప్రభాతవార్త*

రైతులను ఎండబెట్టి ప్రభుత్వం పండుగలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఇస్తానని చెప్పిన రైతుబంధు.రుణమాఫీ. రైతు బీమా 24 గంటల కరెంటు పంటలకు నీళ్లు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు ప్రభుత్వంపై ప్రజలు రైతుల కు నమ్మకం కోల్పోయారని అన్నారు. మహబూబ్ నగర్ సభలో రైతులకు మీరు చేసే ప్రకటన ముఖ్యమంత్రి చేస్తారని రైతులు హాజరైతే నిరాశ మిగిలిందని అన్నారు.బోనస్ పేరుతో రైతు భరోసా ఎగ్గొట్టే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. రైతులకు రబీ పంట లకు కాలువల ద్వారా గోదావరి జలాలు ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తునికి సాయిల్ గౌడ్.గాజుల యాదగిరి పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మద్దిరాల/డిసెంబర్ 01:ప్రభాతవార్త*

:మండల పరిధిలోని గోరెంట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19931994 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా మరోసారి తాము చదివిన బడిలో కలుసుకొని ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు..అలా కలిసి జ్ఞాపకాలునెమరేసుకున్నారు.అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు రంగారెడ్డి, కృష్ణ రెడ్డి,విద్యార్థులు పూసపల్లి శ్రీనివాస్,మట్టపల్లి శ్రీశైలం, గిలకత్తుల పూర్ణచంధర్, కాసం రమాదేవి, ఉమారాణి, అవిలయ్య, లింగయ్య, పరమేష్, వార్డెలి ఉపేందర్, మల్లయ్య, కృష్ణ తదితరులుపాల్గొన్నారు






# గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు, 66 మోసాలు

తుర్కపల్లి ,డిసెంబర్ 1 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారెంటీలు, 66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు,మేరకు గ్రామ గ్రామాన బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ..4,000 ఫింషన్ ఇవ్వకుండా రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయల ఇవ్వకుండా మహాలక్ష్మి పథకం కింద కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం, మహిళలకు 2500 ఇవ్వకుండా సంవత్సరం కాలంగా ఒక్క ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వకుండా డిక్లరేషన్ల పేరుతో ఓట్లు దండుకొని 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక అర్హత లేదని వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేందర్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల



అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ,ఏదుముల ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ఆకుల సైదులు సీనియర్ నాయకులు చిన్న వలమయ్య, దొంకని రాజు గౌడ్ ,జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్, మేకల పాండు, కానుగంటి భాస్కర్, శ్రీకాంత్ నాయక్, గోనె కృష్ణ, భీమారం కనకయ్య, చాంద్ పాషా బిక్షపతి ,అశోక్, గణేష్, మోహన్, కృష్ణ ,వేణు, బాను ,వెంకటేష్, జంగయ్య, రాము, విజయ్,,మల్లేష్,,ప్రభాకర్ ,ప్రసాద్, శోభన్ బాబు, నరసింహ పాల్గొన్నారు

## విద్య వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు

తుర్కపల్లి ,డిసెంబర్ 1 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ మాలతి ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల సంద ర్భంగా మండలంలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. మొదటి బహుమతి క్రాంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాసాలమర్రి, ద్వితీయ బహుమతి జానకి కస్తూరిబా పాఠశాల రాంపూర్, తృతీయ బహుమతి భవిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంధ మల్ల విద్యార్థులు గెలుపొందినట్లు తెలిపారు. ఈరోజు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు పంపనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, సి ఆర్ పి లు భాస్కర్, చందర్ ,వీరస్వామి, శారద, ఎమ్మార్సీ సిబ్బంది శ్రీనివాస్, నవిత, ఎండి జహంగీర్, విద్యార్థులు పాల్గొన్నారు

## సభ్యత్వాలకు అపూర్వస్పందన

రాజాపేట డిసెంబరు 1 ప్రభాతవార్త



తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆలేరు నియోజకవర్గం సమన్వయకర్త భోనగిరి పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు రేగు బాల నరసయ్య పిలుపునిచ్చారు. రాజపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు సభ్యత్వం అందజేసారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ ఎడపెల్లి సత్తయ్య స్థానిక నాయకులు డాక్టర్ నీల కనకయ్య కల్లూరి మల్లారెడ్డి గొల్లేని ఐలయ్య కొత్త నరసింహులు ఎర్ర కిష్టయ్య జెట్ట బీరప్ప శీతల సిద్ధులు వేముల సత్తయ్య షేక్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

## విద్యా దినోత్సవం" సందర్భంగా పోటీలు,

రాజాపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న " ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు". లో మొదటి రోజు"విద్యా దినోత్సవం లో భాగంగా ఆదివారం స్థానిక ఎం ఆర్ సి లో "పునరుత్పాదక ఇంధన వనరులు" అనే అంశం పై మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి చందార మేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాం సుందర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని కావున వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానం లో ఉండాలి అని తెలిపారు. వ్యాసరచన పోటీలలో ఉన్నత పాఠశాల విద్యార్థులు సి. హెచ్ . అఖిల దేవి ( రఘునాదపూర్), సి. హెచ్ . హాసిని ( రాజపేట ) , ఆర్ . అఖిల్ ( పాముకుంట ) లు. ప్రథమ , ద్వితీయ, తృతీయ స్థానాలు పొందగా విద్యార్థులకు బహుమతి ప్రదానం, ప్రశంశా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ.రమేష్, ఇన్విజిలేటర్ గా గౌట్ బాలరాజు, ఎం. ఆర్. సి. సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం.

రాజాపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త



రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. శాశ్వత బియ్యం దాత కొల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు నాగభూషణం చిన్న కుమారుడు ఎస్ వి బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు ప్రకటించి అందజేశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. అన్నదానం సందర్భంగా ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజేశ్వర్ , మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ, పూసునూల సాయి, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్ర శేఖర్ , మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీను, నాళ్ల శేఖర్, ములుగు సోమలింగం, ఇమ్మడినర్సిం లు, సింగారం పెంటయ్య, బెజుగం శ్రీనివా సులు ఇమ్మడి శ్రీనివాసులు, నంగునూరు కృష్ణయ్య, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు... ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు.

## రాజ్యాంగ హక్కుల కాలరాస్తే చూస్తూ ఊరుకోం

రాజాపేట,డిసెంబరు 1 ప్రభాతవార్త

రాజ్యాంగ హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోమని మాలలంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర గోకుల జస్వంత్ అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడారు. దళితులను విభజించి పాలించు అనే విధానం అమలవుతుందన్నారు. అనంతరం సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న మాలల సింహ గర్జన సభకు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేశారు. చింతల దాస్, అంబేద్కర్ సంఘమ అధ్యక్షులు కూతురు లింగం, మాజీ ఎంపిటీసీ ఎర్ర గోకుల కృష్ణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ గా అవార్డు నందుకున్న నరసిం

ఆలేరు డిసెంబర్ 1 ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ గా జిల్లా హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ఐ సి టి సి ల్యాబ్ టెక్నీషియన్ ఆలేరు పట్టణానికి చెందిన నాలిక నరసింహ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ప్రోగ్రాం ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసు కిష్టయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి

రాజాపేట డిసెంబర్ 1 ప్రభాతవార్త



రాజపేట మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ కి నివాళు లు అర్పించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పాండవుల బిక్షపతి, జిల్లా నాయకులు బత్తెం బాలరాజ్, పిట్టల జయరాములు, అంకిరెడ్డి బాలయ్య, రామ జగదీష్, కర్రె కనకయ్య, ఉచ్చంతల మల్లేష్, పందుగ రమేష్, నరసింహులు, సంపత్ పాల్గొన్నారు. కిష్టయ్య జయంతి ని అధికారిగా నిర్వహించాలని ఈ సందర్భంగా పులి చంద్రమౌళి కోరారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవములు, సత్యదేవుని వ్రతాలు

మేళ్లచెరువు డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్సవములు, శ్రీసత్యనారాయ ణ స్వామివారి వ్రతాలు, అభిషేకములు, అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాధుని రంగభట ్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహన



కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపా లం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### - మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి

మేళ్లచెరువు డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బదిలీ అయిన మండల విద్యాధికారి భూక్య సైదానాయక్ సనా ్మన సభలో మేళ్లచెరువు మండల విద్యాధికారి కాకు మాను వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో, అన్ని పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఉపాధ్యాయుల ంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులంతా శ్రద్ధతో, పట్టుదలతో చదువుకోవాలని కోరారు. బదిలీపై వెళ్లిన ఎంఈవో సైదానాయక్‌ను పూలమాలలతో, శాలువా లతో ఘనంగా సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ సభలో పొనగండ్ల నారపురెడ్డి, ఒరుగంటి నాగేశ్వరరావు, నాగెళ్ల నర్సింహారెడ్డి, మధు, సత్యప్రసాద్, ఆంజ



నేయులు, హనుమంతరావు, గంపల అనిల్‌కుమార్, బాణోతు రాములు నాయక్, షేక్ ఫాతిమా బేగం , నర్సింహారావు, కోటేశ్వరరావు, తస్లీమ్, రామ కోటేశ్వరరా వు, శ్రీధర్, రమేష్, వీరస్వామి, బ్రహ్మాచారి, వీరయ్య, సుధాకర్, షరీఫ్, బాలయ్య, పుల్లయ్య, హరిత, శ్రీనునాయక్, దస్తగిరితోపాటు అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ కమిటీల సభ్యులు, అన్ని పాఠశాలల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

నేరేడుచర్ల డిసెంబర్ 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పాటల పోటీలనుర్యాలీ నిర్వహించారు, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి డిస్టిక్ జోన్ చైర్ పర్సన్, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పెంచికల్ దిన్నె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్ క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్ ఎం ఎల్ హెచ్ ఓ శ్రీవిద్య స్టాఫ్ నర్స్ పుష్ప క్లబ్ సభ్యులు చిత్రం



విశ్వనాథ్, శ్రీను, ఉపాధ్యాయులు రామానుజన్,కట్ట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## సింహ గర్జన ద్వారా మాలల సత్తా ఏంటో చూపుతాం

హుజూర్ నగర్ రూరల్, డిసెంబరు 01, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదు లో ఆదివారం ఏర్పాటు చేసిన మాలల సింహగర్జన కు నియోజకర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబూరావు ఆధ్వర్యంలో మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మాల సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు ుతూ మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ మాల మహానాడు ఉద్యమించక తప్పదన్నారు. సింహ గర్జన ద్వారా మాలల సత్తా చూపుతాం అని , ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికిన రాజకీయ పార్టీలకు మనుగడ ఉండబోదని అన్నారు . మాలల సంక్షేమం కోసం మాలలంతాఏకం



కావలసిన సమయం ఆసన్నమైందని చెప్పారు . ముందు తరం పిల్లల భవిష్యత్తు నాశనం కాకుండా ఉద్యమించాల్సి న సమయం ఆసన్నమైనదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి నర్సయ్య, మర్రి జనార్దన్, కందుల సైదులు, కొల్లూరి వెంకటి, దగ్గుపాటి పెంటయ్య, చంద్రకళ, సంధ్య , సునీత, సైదమ్మ, నాగమ్మ, బాలమ్మ, సైదమ్మ, రేణుక, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల జ్ఞాపకార్థం పాటల పోటీలు అభినందనీయం

పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళా వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, కవి హమీదాఖాన్, ప్రముఖ వ్యాపారవేత్త యామా ప్రభాకర్లు అన్నారు. ఆదివారం స్థానిక బాల భవన్లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఇలాంటి పోటీలు గాయకులకు మంచి ఉత్సాహాన్ని ఇస్తాయని అన్నారు. గాయకులు కావాలనుకునే ప్రతి ఒక్కరు ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకొని తమ పాటను మరింత చక్కగా మలుచుకోవాలన్నారు. ఘంటసాల జ్ఞాపకార్థం పాటల పోటీలు నిర్వహించిన శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళా వేదిక అధ్యక్షులు, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుండా రమేష్‌ను వారు అభినందించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 4న ఘంటసాల 102వ జయంతి సభా వేదిక కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో సూర్యాపేట మున్సిపల్ బిల్ కలెక్టర్ ఉపేంద్రచారి పాడిన పాట అందరి మన్ననలు అందుకుంది. ఈ కార్యక్రమంలో కళాభిమానులు, పాటల ప్రియులు హాజరై పోటీలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళా వేదిక అధ్యక్షులు, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుండా రమేష్ తదితరులు ఉన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రత్యేక అభిషేకములు

మేళ్లచెరువు డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వ రస్వామివా ారి ఆలయంలో ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజ యోత ్సవకార్య క్రమాల్లో భాగంగా మన భారతదేశం, మన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, దేశ ప్రజలంతా సుఖ



సంతోషములతో జీవించాలని ప్రత్యేక అభిషేకము లు, ప్రత్యేక అర్చనలు, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండా రెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర ్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మ కర్తలు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, అధిక సంఖ్యయలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

నేరేడుచర్ల డిసెంబర్ 1 ప్రభాతవార్త



ఉత్తమ సేవలతోనే ప్రతి ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏ ఈ పందిరి శ్రీనివాస్ అన్నారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలం ముకుందాపురం లైన్ మెన్ మోహన్ రెడ్డి పదవి విరమణ పొందిన సందర్భంగా స్థానిక ట్రాన్స్ కో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి అనివార్యమని విధి నిర్వహణలో మెరుగైన సేవలందిస్తే చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు, మోహన్ రెడ్డి హెల్పర్ స్థాయి నుండి లైన్ మెన్ గా నేరేడుచర్ల మండలంలో పట్టణంలో ఆయన చేసిన సేవలు అమోఘమని కొనియాడారు, వివాద రహితుడిగా ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తూ మన్ననలు పొందారని పేర్కొన్నారు, అనంతరం ఆయనను పూలమాలలతో శాలువాలతో జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు, ఈ సన్మాన సభలో సబ్ ఇంజనీర్ మల్లేంపల్లి గురవయ్య,1104 యూనియన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, రిటైర్డ్ లైన్ ఇన్స్ పెక్టర్ ఖాదర్, లైన్ మెన్ లు పేతురు, విజయ్, ట్రాన్స్ కో సిబ్బంది కృష్ణయ్య, కృష్ణారెడ్డి, సురేష్, మహేష్, నర్సిరెడ్డి, నరేందర్, ప్రేమ్ కుమార్, వెంకటయ్య, కనకయ్య, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులుగా బొమ్మగాని ప్రభాకర్

సూర్యాపేట డిసెంబర్ 01

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐ ఏ ఎల్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి మురళి మరియు జిల్లా కమిటీ పక్షాన వారు హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30, డిసెంబర్ 1 తారీకు వరంగల్ లో జరిగిన ఐఏఎల్ తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రెండవ రాష్ట్ర మహాసభల్లో ఆయనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజల రక్షణ కోసం ఐఏఎల్ పోరాటం చేస్తుందని రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం ఐఎల్ కృషి చేస్తుందని, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు నూతన చట్టాలపై అవగాహన రాష్ట్ర మహాసభలో తీర్మానం రూపొందించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన ప్రభాకర్ గారికి జిల్లా గౌరవ అధ్యక్షులు నాతి సవ్విదర్ కుమార్, గుడిపూడి వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ, ఎరగాని వెంకటేశ్వర్లు, జి రాజారాం, దోరేపల్లి రమేష్, బి.వి.ఎం. సుధీర్, సతీష్, సతీష్ , ప్రతాప్, వి. వెంకటేశ్వరరావు, మహిళ న్యాయవాదులు పెండం వాణి, శశిరేఖ, సరిత రెండవ మహా సభలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 1 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం సుల్తాన్ కృష్ణ-లక్ష్మీ, సుల్తాన్ సుదర్శన్-సాహితిల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం,



బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఘనంగా ప్రజాపాలన ,విద్యా దినోత్సవం

మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 1



మోటకొండూర్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం పుర స్కరించుకొని మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ని వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ సంధర్బంగా మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘు రాం రెడ్డి మాట్లాడుతూ వ్యాస రచన ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయ వచ్చుని, ఇంధన వనరుల అభివృద్ధి, నిర్వహణ, పొదుపు అవగాహన కలిగి ఉంటారని తెలిపారు. ఈ వ్యాస రచన పోటీలో మండలం లోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భువనగిరిలో జరిగే జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రధమ బహుమతి పి రాకేశ్, ద్వితీయ బహుమతి ఎన్ దివ్య ,తృతీయ బహుమతి తేజస్విని గెలుపొందినట్లు రఘురాం రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాస రాజశేఖర్ రెడ్డి,యండి ఫరూక్ ,కట్కూరి రమేష్ మరియు మండల సీ ఆర్ పీ లు సత్తి రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ మండల నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి, డిసెంబర్1 ప్రభాతవార్తతుర్కపల్లి



మండల వీర శైవ లింగాయత్ నూతన కమిటీని ఆదివారం జిల్లా ఉపాధ్యక్షుడు మహాదేవుని బాల్ లింగం, కార్యదర్శి ఇమ్మడి మల్లప్ప ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మహదేవుని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షునిగా మహాదేవుని ప్రభు లింగం, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి అనిల్ కుమార్, కోశాధికారిగా కడియాల అశోక్ ,ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సంతోష్ కుమార్, కార్యదర్శులుగా కడియాల ప్రవీణ్ కుమార్ ,ఇమ్మడి ప్రవీణ్ కుమార్ ,సలహా కమిటీ సభ్యులుగా మహాదేవుని నాగేంద్రం, ఇమ్మడి శంకరప్ప, మహాదేవుని అశోక్ కుమార్, ఉప్పు వీరేశం, శంకరి కుమార్ ,సోషల్ మీడియా మీడియా మహాదేవుని భాను ప్రకాష్ ,ఇమ్మడి రాజశేఖర్, కీల బాలచందర్, ఇమ్మడి నవీన్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## మృతుని కుటుంబానికి క్లెయిమ్ చెక్కును అందజేసిన..స్వామి

ఆలేరు డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఆలేరు పట్టణానికి చెందిన వాల్మెన్ ఎన్ వెంకటేశ్వర్లు ఇటీవల మరణించడంతో డెత్ క్లెయిమ్ చెక్కును సిసిఎస్ ఎండి స్వామి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెత్ క్లెయిమ్ కింద పది లక్షల 38 వేల రూపాయల చెక్కును అందజేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలేరు బ్రాంచ్ మద్దూర్ యూనియన్ సెక్రటరీ దేవరాజు ఏలేందర్, బ్రాంచ్ చైర్మన్ తిరుపతిరావు, శ్రీశైలం, మీడియా ఇన్చార్జ్ భక్తుల కిరణ్ కుమార్, రాజలక్ష్మి,స్వర్ణలత, తిరుపతి నరేష్ మేడ మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## కెజిబివిలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 1 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో సిఆర్‌టి-హిందీ పోస్టు ఖాళీగా ఉన్నాయని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం.శివరంజిని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ హిందీ సజ్జెక్టు అతిథి అధ్యాపక పోస్టుకు ఆకస్తి గల మహిళలలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 2వ తేదీ నుంచి 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సరైన ధృవీకరణ పత్రాలను జత చేసి తమ కార్యాలయంలో అందించాలని కోరారు.

## భీమ లింగేశ్వర ఆలయంలో శివ వైభవం పురాణ ప్రవచనం

హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త, డిసెంబర్ 1



హుజూర్ నగర్ పట్టణంలోని పార్వతి సమేత భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరిరోజైనా ఆదివారం బ్రహ్మశ్రీ నోరి నారాయణమూర్తి పండితులచే శివ వైభవం పురాణ ప్రవచనం కార్యక్రమం నిర్వహించారు. ప్రవచన ఆధ్యాంతం స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఈవో రైస్ మిల్లర్స్ నాయకులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, మాశెట్టి అనంత రాములు, గుండా శ్రీనివాసరావు, బాచి మంచి కొండ య్య,అంజయ్య, కంచర్ల అరవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కీతా సుధాకర్, ఆకుల రాము తదితర భక్త బృందం పాల్గొన్నారు

## ప్రజా పాలన వారోత్సవాలకు ముస్తాబైన మున్సిపాలిటీ కార్యాలయం

నేరేడుచర్ల డిసెంబర్ ఒకటిప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నేటి నుండి ఈ నెల 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన వారోత్సవాలకు నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయన్ని ముస్తాబు చేశారు, రంగురంగుల విద్యుత్ దీపా లతో కార్యాలయం మొత్తాన్ని అలంకరించడంతో ప్రజలకు ఆకర్షణీయంగా కనిపిస్తుంది, రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్త వుతున్నందున నిర్వహిస్తున్న ప్రజా పాలన వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ కోరారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. డిసెంబర్ 01 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ చెంచులక్ష్మి సమేత నరసిం హస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు ఆదివారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం

చౌటుప్పల్, డిసెంబర్, 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం ఎంఇఓ గురువారావు ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన 2కె.రన్ ను తహాశీల్దార్ హరిక్రిష్ణ ప్రారంభించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కొప్పుల సుధాకర్‌రావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటయ్య, శోభ, శ్రీనివాస్, ట్రినిటీ పాఠశాల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ డా॥ఉజ్జిని మంజుల, ఆయా పాఠశాలల ఉపాధా ్యయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 1 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా ఆదివారం మార్గం భాగ్యమ్మ కుమారుడు మార్గం శేఖర్ యాదవ్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 1 ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం ఎంఇఓ గోలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కెజివిబి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంను పరిశీలించారు. నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ ఎం.కృష్ణ, ఎంపిడిఓ కె.నర్సింహారావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జె.శ్రీనివాస్, సరోజనమ్మ తదితరులున్నారు.



# భక్త జనసంద్రంగా మారిన ఆలయాలు

*బీబీనగర్ డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

కార్తీక మాసం చివరి రోజు కావడంతో మండలంలోని పలు ఆలయాలు భక్తజన సంద్రంగా మారాయి. మండల కేంద్రంలోని శివాలయం తో పాటు మహాదేవపురం కొండమడుగు పడమటి సోమారం వెంకిర్యాల తదితర గ్రామాల్లో గల ఆలయాలను భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని మహదేవపురం గ్రామంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ కార్తీక మాస సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రుద్ర వెంకటేశం శాలువాతో సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కొండమడుగు శ్రీ రామలింగేశ్వర ఆలయంలో కార్తీకమాసం చివరి రోజు పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా భక్తులకు అన్నప్రసాదా వితరణ చేశారు.



# కార్తీక మాస వనభోజనాలు

*ప్రభాతవార్త బొమ్మలరామారం డిసెంబర్ 1:*

కార్తీక మాసంలో చివరి రోజున అమావాస్య పురస్కరించుకొని ఆదివారం రెడ్డి సంఘం అధ్యక్షులు లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్ ఉప్పల నరసింహారెడ్డి దంపతులు ఆయన వ్యవసాయ క్షేత్రంలో బ్రాహ్మణ 50మంది పైగా పండితుల చేత కార్తిక వన భోజనాలతో పాటు కార్తీక మాస చివరి అమావాస్య కావడంతో స్పటిక లింగానికి ఉప్పల నరసింహారెడ్డి దంపతుల వ్యవసాయ క్షేత్రంలో అంగరంగ వైభవంగా మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవాసమితి. శ్రీ శారద చంద్రమోళి రుద్ర సేవా పరిషత్ వారు హోమం ను ఏర్పాటు చేసి ఘనంగా శివలింగానికి పూజలు నిర్వహించారు అనం తరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ముఖ్యంగా మండల కేంద్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే కీర్తి శేషులు లెఫ్టనల్ కల్నాన్ వినయ్ భాస్కర్ ను మండలంలోని యువకులు ఆదర్శంగా తీసుకోని ఆర్మీ లో చేరి దేశానికి సేవ చేయాలన్నారు.... అనంత రంబ్రాహ్మణలకు. మండల నాయకులకు సత్కారం చేసి వాన భోజనాలు ఏర్పాటు చేసారు



# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*అడ్డగూడూరు, డిసెంబర్ 01 ప్రభాత వార్త:*

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రజా పాలనప్రజా విజయోత్సవాలు కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో సబిత ఆధ్వర్యంలో ఆదివారం మండల స్థాయిలో విద్యార్థినీ, విద్యార్థులకు "పునరుత్పాదక ఇంధన వనరులు" అనే అంశంపైన ఆరు నుండి పదో తరగతి విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో 25మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతి కేజీబీవీ విద్యార్థిని శ్రావణి, ద్వితీయ బహుమతి వింసెంటుపల్లోటి విద్యార్థి యశ్వంత్, తృతీయ బహుమతి కోటమర్తి హై స్కూల్ విద్యార్థిని కృతిక గెలుచుకున్నారు. ఈ ముగ్గురు విద్యార్థులు మండలం తరపున నేడు జరగబోయే జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రయ్య, నరేందర్, స్నేహ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి.

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్

*భువనగిరి రూరల్ డిసెంబరు 01 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి షానూర్ బాబా మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, వృత్తిపరంగా అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని , జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసి ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం.

*మోత్కూర్ డిసెంబరు 1 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బింగి బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం మోత్కూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కూరపాటి రాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయను తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు రాపోలు వీర మోహన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చుంచు నాగభూషణం తదితరులను సంఘ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి పసునూరి యాదయ్య కోశాధికారి నోముల రమేష్ డైరెక్టర్ పసునూరు రమేష్ తాటి కర్ణాకరు ముషం శ్రీనివాస్ శ్రీరాముల ప్రసాదు ఏళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతుల ప్రధానం.

*మోత్కూర్ డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతిని విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరు అనే అంశంపై మరియు పరుగు పందెం పోటీలను నిర్వహించారుఈకార్యక్రమానికి మోత్కూరు పురపాలిక చైర్ పర్సన్ శ్రీమతి కవితాలక్ష్మినర్సింహారెడ్డి గారు జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి.యాదయ్య గారు తహశీల్దార్ శ్రీ డి.రాంప్రసాద్ గారు MEO శ్రీ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి గారు mpo శ్రీ పి.జనార్దన్ రెడ్డి గారు ఆత్మకూరు MEO శ్రీ కె.మహాదేవ రెడ్డి గారు పాఠశాల AAPC చైర్ పర్సన్ శ్రీమతి దబ్బెటి శైలజ గారు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు డి. అరవిందరాయుడు, ఉపాధ్యాయులు శ్రీ అశోక్ గారు, శ్రీ డి.శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు విజేతలకు బహుమతి ప్రదానం చేసారు




# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలి పాఠశాల చైర్మన్ సుభాష్ రెడ్డి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త :*

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల ప్రాముఖ్యత ఇవ్వాలని న్యూ డైమెన్షన్ పాఠశాల చైర్మన్ పులిమామిడి సుభాష్ రెడ్డిఅన్నారు.పట్టణ కేంద్రంలోని న్యూ డైమెన్షన్ పాఠశాలలో ఆదివారం సిబిఎస్ఈ జిల్లా




స్థాయి ఇంటర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల విద్యార్థి రామ్ చరణ్ బెస్ట్ ఆఫ్ ప్లేయర్ అవార్డు అందుకోగా మొదటి బహుమతిగా యాదగిరిగుట్ట విజ్ఞాన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు. రెండో బహుమతిగా భువనగిరి సెయింట్ ఎలిజిబెత్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుభాష్ రెడ్డి చేతుల మీదుగా గెలుపొందిన టీం కెప్టెన్లకు కప్, బెస్ట్ ఆఫ్ ప్లేయర్, మొదటి బహుమతి, రెండో బహుమతి, పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డైమెన్షన్ పాఠశాల డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా రెడ్డి, ప్రిన్సిపాల్ స్వేతా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రూపాలి బిదారి, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు అరెస్ట్

## 21610 నగదు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం

*భువనగిరి రూరల్ డిసెంబరు 01 ప్రభాతవార్త :*

భువనగిరిమండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో లో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డి పల్లి శివారులో ఆదివారం పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో భువనగిరి రూరల్, ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా టేకుల సోమవారం గ్రామానికి చెందిన నాగేందర్, సిహెచ్ నర్సింహా, సిహెచ్ శంకర్ , బి సత్తయ్య, ఎం ఎంకన్న , కె బాలనర్సింహా, డి రాజమల్లు గా తెలపగా వీరి వద్దనుండి 21,610 రూ నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనపర్చుకొని, పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# విద్యాశాఖ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

*వలిగొండ డిసెంబరు 1 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు స్థానిక శ్రీ వేంకటేశ్వర



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలో ప్రధమ బహుమతి ఆర్ ఇందుప్రియ ఎస్ వి జెడ్పిహెచ్ఎస్ వలిగొండ ద్వితీయ బహుమతి కె అక్షిత జడ్పిహెచ్ఎస్ పైల్వాన్ పురం తృతీయ బహుమతి కే శివ జడ్.పి.హెచ్.ఎస్ దుప్పల్లి గెలుపొందగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఎంఈఓ భాస్కర్ స్పెషల్ ఆఫీసర్ జగన్నాధ రావు ఉపాధ్యాయులు మల్లేశం గులామ్ జిలాని సింగపాక లింగయ్య మహేశ్వర్ ఇస్మాయిల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*బీబీనగర్ డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ప్రజాపాలనలో భాగంగా మొదటి రోజు మండల కేంద్రంలో విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ సురేష్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో జోరుగా బెల్ట్ దందా

## -గ్రామాల్లో 24 గంటలు ఏరులై పారుతున్న అక్రమ మద్యం అమ్మకాలు

## -గ్రామపంచాయతీలకు డబ్బులు చెల్లించి బెల్ట్ షాపుల నిర్వహణ

## -మామూళ్ల మత్తులో నిద్రపోతున్న ఎక్సైజ్ శాఖ

*భూదాన్ పోచంపల్లి, డిసెంబరు 1 ప్రభాత వార్త:*

పోచంపల్లి మండలానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్నది. వినోబా భావే భూదానోద్యమం ప్రారంభించిన గొప్ప నేల. అంతేకాకుండా చేనేత వస్త్రాలకు ప్రపంచానికి పరిచయం చేసిన ఎంతోమంది కళాకారు లు కొలువుదీరిన ప్రాంతం. అలాంటి ప్రాంతంలో నేడు బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతున్నది... మద్యానికి బానిసలుగా మారుతూ ఎంతోమంది మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో మద్యం బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అక్రమ మద్యం వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగుతోంది. మండల పరిధిలోని ఇంద్రియాలు గ్రామంలో రెండు దుకాణాలకు నాలుగు లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి వేలంపాటలు ద్వారా చెల్లించి దుకాణాలను నిర్వహిస్తున్నారంటే ఇక్కడ ఏ స్థాయిలో అక్రమ మద్యం అమ్మకాలు జరుతున్నాయో అనడానికి ఈ ఒక్క నిదర్శనం చాలు. మరికొన్ని గ్రామాల్లో అవకాశాన్ని బట్టి దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఇలా నిర్వహించే బెల్టు దుకాణాల నిర్వాహకులు మద్యం దుకాణాల్లో ఒక్కో క్వార్టర్ బాటిల్‌కు రూ.10 నుంచి రూ.30వరకు అదనంగా రేటును విధించి గ్రామాలకు తరలించి దుకాణాలను నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి వరకు బెల్టు దుకాణాల తలుపు కొడితే వినియోదారుని సంతోషపరుస్తూ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు.వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ..విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అయితే మద్యం దుకాణాలతో పాటు బెల్టు షాప్‌ల నుంచి కూడా ఎక్సైజ్ పోలీసులకు నెలవారీగా మాముళ్లు వెళ్తున్నట్లు ఆరోపణలున్నాయి. మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీలైన ఇంద్రియాలు, పెద్ద రావులపల్లి, వంకమామిడి, దంతూర్ గ్రామాలలో పోటాపోటీన బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు, మున్సిపల్ కేంద్రంలో గతంలో సారా దుకాణాలు నిర్వహించిన వాళ్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సారా పై కఠిన ఆంక్షలు రావడంతో ఇప్పుడు ప్రత్యామ్నాయంగా బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు. మద్యం తాగితే గానీ పని చేయడం చేతకాదన్న తీరుగా మందుబాబులు తయారయ్యారు. ఈ బెల్ట్ దుకాణాలపై తూతూ మంత్రంగా అధికారులు దాడులు తర్వాత వారి నుంచి వసూలు చేయడం క్రమ పద్ధతిలో జరుగుతుంది. దీనిపై ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ కళ్ళు తెరిచి గ్రామీణ ప్రాంతాలలో పేద మధ్యతరగతి జీవితాలను నాశనం చేస్తున్న బెల్టు దుకాణాలు నిర్వహించే నిర్వాహకులపై ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచిచూద్దాం.

# నేటి నుండి సిపిఎం 21వ మహాసభలు

## -బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

జిల్లాలో ఉన్న డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని, వాటి పరిధిలో ఉన్న మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని,ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గాన్ని పూర్తి చేయాలని, మూసి ప్రాజెక్ట్ పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. అదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో అయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్‌లో బలమైన పోరాటాలు చేస్తామని, జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. మిర్యాలగూడలోజరిగే సిపిఎం 21వ జిల్లా మహాసభలు వేదిక కాబోతున్నాయని, గత మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలపై పలు ఉద్యమాలు నిర్వహించామని, పాదయాత్రచేపట్టామన్నారు. జిల్లాలో 17 మండలాలు పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఉపాధి హామీ కూలి దినాలు పెంచాలని,రోజుకు కనీసం 600ల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలిఈనెల 2న మిర్యాలగూడలో జరిగే సిపిఎం మహాప్రదర్శన భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సుమారు 10వేల నుండి 15 వేల మందితో ఈ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు,రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మిలు హాజరవుతున్నట్లు తెలిపారు. 3,4 తేదీల్లో స్థానిక బృందావన్‌గార్డెన్‌లో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని, సుమారు 600మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ సాయుధపోరాటయోధులు సీనియర్ నాయకులు పెన్నా అనంతరామశర్మనగర్‌లో ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలుపెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులువీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, పాండు, శశిధర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

## ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :*

నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన రేగులగడ్డ సురేష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఓఆస్పత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.11వేలు విలువైన చెక్కును నకిరేకల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన బాధితుడికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు మెరుగైన వైద్య సేవల కోసం సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరం రత్నారెడ్డి, ఆవుల సుందర్, గురిజ లింగస్వామి, పల్లపు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్జెక్టుల్లో విద్యార్థులు పట్టు సాధించాలి

## అర్థమయ్యే రీతిలో విద్యా బోధన ఉండాలి

## మెనూ సక్రమంగా అమలు చేయాలి

## ఖాళీ పోస్టుల్లో అతిథి ఉపాధ్యాయులను నియమించండి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ మెంబర్ డాక్టర్ వెంకటేష్ ఆదివారం సూర్యాపేట జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. జిల్లాలోని ఇమాంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలు,కేజీబీవీ సూర్యాపేట,నేరేడుచర్ల నందు గల మహాత్మ గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్, కోదాడలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, తుంగతుర్తిలో తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు . సందర్శనలో పాఠశాలల్లో కిచెన్ స్టోర్ రూమ్ ,పిల్లల భోజన వసతి శాల ,కూరగాయలను నిల్వ ఉంచే స్థలం,వాటి నాణ్యత,పిల్లలకి ఇచ్చే స్నాక్స్ ,మెనూ,హ్యాండ్ వాష్ మరియు విద్యార్థుల ఎడ్యుకేషన్, వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పిల్లలకు ఫుడ్ వేస్ట్ చేయవద్దని సూచించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. .ఉదయం టిఫిన్ ,మధ్యాహ్నం భోజనం,రాత్రి డిన్నర్ రుచికరంగా పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోన్నారు. కేజీబీవీ సూర్యాపేట పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.సిబ్బంది వివరాలు, అదేవిధంగా బోధనలో అన్ని సబ్జెక్టులు ఎలా బోధిస్తున్నారు, అన్ని సబ్జెక్టులు అర్థమవుతున్నాయా లేదా విషయాన్ని పిల్లలను అడిగారు.దీర్ఘకాలిక సెలవులో ఉన్న ఉపాధ్యాయుల



స్థానంలో గెస్ట్ లెక్చర్లను భర్తీ చేసే విధంగా నేరేడుచర్ల లోని జ్యోతిబాపూలే పాఠశాలలో సూచన చేసారు. వెంటనే పై అధికారులను ఫోన్లో సంప్రదించి వీరి స్థానంలో గెస్ట్ లెక్చర్లు నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ఉదయం, సాయంత్రం విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించవలసినదిగా సబ్జెక్టులో పట్టు సాధించే విధంగా ప్రతి సబ్జెక్టు టీచర్ ప్రయత్నించాలని సూచన చేసారు. డ్యూటీలో ఉన్న ఏఎన్ఎం పిల్లల ఆరోగ్య విషయాలపై రెగ్యులర్గా రికార్డు మైంటైన్ చేస్తున్నారా ఏమైనా సీజనల్ వ్యాధులకు గురయ్యారా అనే విషయాన్ని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠశాలలో ఎదురయ్యే సమస్యల గురించి, కాస్మెటిక్ ఛార్జీలు పే చేస్తున్నారా అనే విషయాన్ని కూడా విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్లోని విద్యార్థినిలు ఇంటికి తరచుగా ఫోన్ చేయవద్దని విద్య మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా తెలియజేశారు. మెస్ చార్జీలు పెంచినందున మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందరు విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్స్ కు తెలియజేశారు.సూర్యాపేటలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్నటువంటి సోలార్ ప్యానల్స్ పనితీరును పరిశీలించి అవి పని చేయకుండా ఉన్నందున పై అధికారులకు ఈ విషయాన్ని విన్నవించి వెంటనే పునరుద్ధరించమని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించినప్పుడు పర్యటక కార్పొరేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా కమిషన్ సభ్యులతో కలసి సందర్శించడం జరిగింది. ఈ స్కూల్ ను దత్తత తీసుకున్న విషయాన్ని సభ్యుల కు వివరించారు.విద్యార్థులకు కోరిక మేరకు వరంగల్ దగ్గర ఉన్నటువంటి రామప్ప టెంపుల్ పర్యటక ప్రాంతాన్ని సందర్శించుటకు అవకాశం కల్పించవలసిందిగా విద్యార్థులు కోరినందున వారి కోరికను మన్నించి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కేజీబీవీలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయినిలు రెగ్యులర్ టైం స్కేలు వర్తింపచేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహించిన చూచివ్రాత పోటీలలో విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతి డాక్టర్ వెంకటేష్ గారు అందజేయడం జరిగింది.సందర్శించిన ప్రతి పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు పురస్కారము అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కోదాడ సూర్యనారాయణ డీఈఓ అశోక్ ,ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్,ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్, సెక్టోరియల్ అధికారులు జనార్ధన్, శ్రవణ్ కుమార్ పూలన్ మేడం సంబంధిత మండల విద్యాధికారులు సలీం షరీఫ్ చత్రు నాయక్ ,సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

# తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి.

ఆలేరు డిసెంబర్ 1 ప్రభాతవార్త

తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ఎంప్లాయ్ యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ బండారి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణం పోలీసు కిష్టయ్య చిత్రపటానికి తెలంగాణ ఎంప్లాయి యూనియన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం కొరకు ఎందరో బలి అవుతున్నది చూసి చలించిపోయిన పోలీసు కిష్టయ్య తన చావుతోనైనా రాష్ట్రం వస్తుంది అనే సంకల్పంతో స్వయంగా సర్వీసు రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మబలిదానం చేసుకున్న మహోన్నత వ్యక్తి,అమరుడు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పొన్నం బాలయ్య ముదిరాజ్,మత్స్యశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్,శివ ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్,ఎల్లయ్య ముదిరాజ్,సందీప్ ముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# మేళ్లచెరువులో మెగా ఉచిత వైద్యశిబిరం

మేళ్లచెరువు డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం కిమ్స్ హాస ్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరంను ఎస్ఐ పరమేష్, చాగంరెడ్డి గోవిందరెడ్డిలు ప్రారంభించారు. సుమారు 500 మందికి ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కిమ్స్ హాస్పటల్ వైదు ్యలు, ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా క్రమశిక్షణ, ఆరోగ్య నియమాలు పాటించాలి

మేళ్లచెరువు డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఆరోగ్య సదస్సులో ప్రిన్సిపాల్ హరిత మాట్లా డుతూ విద్యార్థులంతా క్రమశిక్షణగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ఏఐడిఎస్ అక్షరాల ఆకారంలో విద్యార్థులంతా కూర్చోవడం అందరినీ ఆక ట్టుకుంది. ఈ సదసు ్సలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిబంధనలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నేరేడుచర్ల డిసెంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇంజమూరు వెంకటయ్య ఆదివారం కోరారు, కుటుంబంలో ఒక్కరికే కాకుండా ప్రభుత్వం విధించిన కాలపరిమితి లోపు రుణాలున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలనీ అన్నారు, రెండు లక్షల పైగా నున్న రైతుల ఋణమాఫీ పట్ల స్పష్టత ఇవ్వాలన్నారుబ్యాంకు అధికారుల వద్దకు వెళ్లి రెండు లక్షల పైగా గల డబ్బులను చెల్లిస్తామంటే అది మా పరిధి కాదు వ్యవసాయ శాఖ అధికారులదే బాద్యత అని బ్యాంకు అధికారులుకట్టించుకోకుండా ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వెళ్లి అడిగితే మాకు ఇంకా ఎలాంటి ఉత్తర్వులు రాలేదని దాట వేస్తున్నారని పేర్కొన్నారు, మాఫీ చేసిన రైతుల ముఖాల్లో ఆనందాన్ని చూస్తూ మాఫీ కాని రైతులు బాధకు ఉన్నారని ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు, హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తెచ్చి రైతుల ఋణ మాఫీ లో కీలక పాత్ర పోషించాలని కోరారు, రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం గా నిరూపించుకోవాలని అన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన హెచ్ఎం మాధవరెడ్డి దంపతులకు సన్మానం

రాజాపేట డిసెంబర్ 1 ప్రభాతవార్త

..రాజపేట మండలము రఘునాథపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి ఉద్యోగవిరమణ సందర్బంగా రఘునాథపురం ప్రతినిధులు నాయకులు ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడిపల్లి శ్రవణ్ కుమార్ తాజా మాజీ యం.పి.టి.సి. బుడిగే రేణుకపెంటయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ కటకం గణేష్ బల్ల మురళి బొమ్మ నరేష్ బల్ల మహేష్ కలకుంట్ల రాజు కలకుంట్ల సంపత్ సుర శ్రీను గొలి కిరణ్ గోలి బాను ఇంజ నరేష్ పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

సూర్యాపేట డిసెంబర్ 01 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని సాయి నగర్ సాయిబాబా దేవాలయంలో ఆదివారం అమావాస్య ,కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా శివునికి పంచామృత అభిషేకం ,ఏకవార రుద్రాభిషేకం ,నిర్వహించారు. అనంతరం త్రిమూర్తులు గల చెట్ల వద్ద పూజలు చేశారు .ఈ సందర్భంగా మహిళలు గోమాతకు పసుపు ,కుంకుమలతో పూజలు చేసి ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు కర్నాటి రవికుమార్ ,తల్లాడ వెంకటేశ్వర్లు దంపతులు ,పోతుగంటి మల్లికార్జున్ ,పూజారులు విశ్వేశ్వర శర్మ గంగాధర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి.

సూర్యాపేట డిసెంబర్ 01 ప్రభాతవార్త :




క్రీడలు అధికారుల మధ్య స్నేహాభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతను ఇస్తాయని అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా పాండు నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం కుడకుడ రోడ్డులోని మైదానంలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ సంవత్సరం స్పోర్ట్స్ మీట్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని వత్తిడితో సతమతమయ్యే అధికారులకు ఈ క్రీడలో ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన ఉత్సవాలను శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. పదవీ విరమణ పొందిన అధికారులను తీరిగి శాఖలో రెగ్యూలర్ పోస్టులను ఇవ్వవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ ఇంజనీరింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము స్వామి, రాష్ట్ర నాయకులు పల్లె పిచ్చయ్య, రామకృష్ణ, అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ సంఘం కార్యదర్శి దాసరి మల్సూర్, కోశాధికారి సిహెచ్ రవి కుమార్, అసోసియేట్ అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వాజీద్, డిఇలు రమేష్, చంద్రశేఖర్, ఎఈలు ఉదయ్ కుమార్, శివ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు

తుర్కపల్లి ,డిసెంబర్ 1 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ మాలతి ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల సందర్భంగా మండలంలోని పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. మొదటి బహుమతి క్రాంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాసాలమర్రి, ద్వితీయ బహుమతి జానకి కస్తూరిబా పాఠశాల రాంపూర్, తృతీయ బహుమతి భవిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంధ మల్ల విద్యార్థులు గెలుపొందినట్లు తెలిపారు. ఈరోజు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు పంపనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, సి ఆర్ పి లు భాస్కర్, చందర్ ,వీరస్వామి, శారద, ఎమ్మార్సీ సిబ్బంది శ్రీనివాస్, నవిత, ఎండి జహంగీర్, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా 2 రన్ ను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు.

సూర్యాపేట డిసెంబర్ 01 ప్రభాతవార్త :



భవిత జూనియర్ కాలేజీ వద్ద ర్యాలీని ప్రారంభించి విద్యార్థులతో ప్రభుత్వం సంవత్సర కాలంలో సాధించిన విజయాలను నినాదాలు తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా 2 కె రన్ నిర్వహించారు. విద్యార్థులు నినాదాలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రామచంద్రరావు, ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ ఆంజనేయ స్వామి ఆలయంలో రామ మూల మంత్ర హోమం

సూర్యాపేట డిసెంబర్ 02 ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీరామ నగర్ విజయాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం రామ మూల మంత్ర హోమాన్ని ఘనంగా నిర్వహించగా వందలాది మంది భక్తులు శ్రీరామ తారక జపయజ్ఞంలో పరవశించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరింగంటి వరదాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు మండల్ రేడ్డి వెంకట్ రేడ్డిలు మాట్లాడుతూ కార్తీకమాసాన్ని పురస్కరించుకొని రామనామ జపం లక్షసార్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా రెండు లక్షలు దాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగవెల్లి దశరథ, గౌరవ సలహాదారులు కీసర అంజన్రెడ్డి, నాగవెల్లి ప్రభాకర్, కోశాదికారి యలమద్ది అశోక్ కుమార్, సామ వెంకటరెడ్డి, గడ్డం ప్రతాప్రెడ్డి, అజిత, జొన్నలగడ్డ గీత, బాల నాగమ్మ, రమేష్, లక్ష్మణరావు, దొనకొండ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# నేడు మండలానికి రాష్ట్ర మంత్రివర్యులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి రాక

మోతె.. డిసెంబర్ 1, ప్రభాతవార్త.



.జాతీయ రహదారి 9 నుండి మోతె మండల కేంద్రం వరకు నూతనంగా ఏర్పాటు చెయ్యనున్న ఆర్ అండ్ బి రోడ్డు కు రాష్ట్రం మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి శంకుస్థాపన చెయ్యనున్నట్లు మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# మండల విద్యా వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు

ఆలేరు డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఆలేరు మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో మండల ఎంఈఓ ఎర్ర లక్ష్మి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి అర్చన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక ,ద్వితీయ బహుమతి శివ కార్తీక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు, తృతీయ బహుమతి రక్షిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక విద్యార్థులు గెలుపొందారు. ఈ ముగ్గురికి ఎంఈఓ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. అనంతరం జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గోపాల్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు వేణుగోపాల్, పద్మకుమారి ,మండల కోఆర్డినేటర్ చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు

